జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాపాలన

NEWS IS RIGHT

Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*

https://prajapalana.com/epaper.php



కావలెను

రాష్ట్ర వ్యాప్తంగా నూతన శకాన్ని లిఖించబోతున్న

పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి

ఆంధ్రప్రదేశ్ 175 నియోజకవర్గాల నుంచి 175 మంది వాలంటీర్స్ ని నియమిస్తుంది.

ప్రతి వాలంటీర్ కు

నెలకు Rs.25,000/-

Salary ఇవ్వబడును.

విద్యా, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా వాలంటీర్ గా చేరవచ్చు.

ఆసక్తి గలవారు మీ బయోడేటాను ఆధార్ కార్డు తో సహా

మీ ప్రాంతంలో ఉన్న పార్స్ లీడర్స్ ని సంప్రదించవచ్చు.

లేదా ఈ క్రింది నెంబర్

7660027683 కి వాట్సాప్ చేయగలరు.



సంపుటి 16 సంచిక 20 విశాఖపట్నం మంగళవారం 12 సెప్టెంబరు 2023 8 పేజీలు వెల : 5.00


# బంద్...

## అరెస్టులు.. హౌస్ అరెస్టులు



అమరావతి: జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకి నిరసనగా టీడీపీ చేపట్టిన రాష్ట్ర బంద్ కు పూర్తి సంఘీభావం ప్రకటించింది. ఉదయం నుంచి టీడీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి రాష్ట్ర వ్యాప్తంగా జనసేన శ్రేణులు బంద్ లో పాల్గొన్నాయి. శాంతి యుతంగా నిరసన తెలియచేస్తున్న జనసేన నాయకులను పలు ప్రాంతాల్లో పోలీసులు అడ్డుకుని, అరెస్టులు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉదయం నుంచి పలువురు జనసేన నాయకుల ముందస్తు అరెస్టులు, గృహ నిర్బంధాలు కూడా కొనసాగాయి. 144 సెక్షన్, సెక్షన్ 30అమల్లో ఉందంటూ ఎక్కడికక్కడ పార్టీ నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో పార్టీ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో పాల్గొన్నాయి.

గుంటూరు జిల్లా :

గుంటూరు జిల్లా కేంద్రంలో తెలుగుదేశం పార్టీ చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన జనసేన నాయకులు, కార్యకర్తలను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి అరండల్ పేట పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. పార్టీ ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, జిల్లా అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, నగర అధ్యక్షులు నేరెళ్ల సురేష్ తో పాటు పార్టీ నాయకులందర్నీ పోలీసులు అరెస్ట్ చేశారు. జనసేన నాయకుల అరెస్టుల అనంతరం గుంటూరు నగర మేయర్ కావటి మనోహర్ నాయుడు ఆధ్వర్యంలో వైసీపీ నాయకులు కవ్వింపు చర్యలకు దిగారు. స్వచ్ఛందంగా బంద్ పాటిస్తున్న దుకాణదారుల వద్దకు వెళ్లి బలవంతంగా తెరిపించడం మొదలుపెట్టారు. అది చూసి జనసేన నాయకులు వైసీపీ శ్రేణుల్ని ప్రతిఘటించే ప్రయత్నం చేయగా పోలీసులు అరెస్టు చేశారు. అధికార పార్టీ శ్రేణులకు 144 సెక్షన్ వర్తించదా అంటూ జనసేన నాయకులు పోలీసుల్ని నిలదీశారు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ఆ ప్రాంతంలో పెద్ద ఎత్తున పోలీసులు మోహరించి శాంతియుత నిరసనల్ని అణచివేసే ప్రయత్నం చేశారు. మంగళగిరిలో టీడీపీ శ్రేణులతో కలసి నిరసనకు దిగిన జనసేన ఇంఛార్జ్ చిల్లపల్లి శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి విజయ్ శేఖర్ సహా పలువురిని పోలీసులు అడ్డుకుని, అదుపులోకి తీసుకున్నారు. తెనాలి, రేపల్లి, నరసాపురం తదితర నియోజకవర్గాల్లోనూ శాంతియుత నిరసనల అణచివేతలు, జనసేన నాయకుల ముందస్తు అరెస్టులు కొనసాగాయి. తెనాలిలో నిరసన ర్యాలీ చేపట్టిన జనసేన నాయకుల్ని పోలీసులు అరెస్టు చేశారు.


(మిగతా 2లో..)


# చంద్రబాబు హౌస్ రిమాండ్ పిటిషన్‌పై తీర్పు నేటికి వాయిదా



విజయవాడ, : స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో అరెస్టయిన టీడీపీ అధినేత చంద్రబాబు జైలు రిమాండ్‌ను పిటిషన్‌పై తీర్పు మంగళవారానికి వాయిదా పడింది. చంద్రబాబు తరఫున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా దాఖలు చేసిన పిటిషన్‌పై విజయవాడ ఏసీబీ కోర్టులో సోమవారం సుదీర్ఘంగా వాదనలు సాగాయి. సీఐడీ తరఫున అదనపు ఏజీ పొన్నవోలు సుధాకర్‌రెడ్డి వాదనలు వినిపించారు. చంద్రబాబుకు ఇంట్లో కన్నా జైల్లోనే సెక్యూరిటీ ఉంటుందని కోర్టుకు వివరించారు. చంద్రబాబు ఆరోగ్యం బాగానే ఉందని, జైల్లో పూర్తి స్థాయి భద్రత కల్పించామని అదనపు ఏజీ న్యాయస్థానానికి తెలిపారు. జైల్లోనే కాకుండా పరిసర ప్రాంతాల్లోనూ పోలీసు భద్రత ఉన్నట్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. 24 గంటలూ పోలీసులు విధుల్లోనే ఉంటున్నారని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వైద్య సదుపాయం కూడా ఏర్పాటు చేశామని అన్నారు. రాజమహేంద్ర కేంద్రకారాగారంలో 50 అడుగుల ఎత్తైన గోడలు ఉన్నాయని అదనపు ఏజీ కోర్టుకు తెలిపారు. ఆర్థిక నేరాల్లో సాక్ష్యాలను ప్రభావం చేసే అవకాశం ఉండటం వల్ల చంద్రబాబును హౌస్ రిమాండ్‌కు అనుమతించవద్దని న్యాయస్థానాన్ని కోరారు. చంద్రబాబు తరఫున సుప్రీం కోర్టు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా వాదనలు వినిపించారు. ఆయనకు జైలులో ప్రమాదం పొంచి ఉందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. కరుడుగట్టిన నేరస్థులు, ఆయుధాలు వాడిన నేరస్థులు అదే జైల్లో ఉన్నారని, చంద్రబాబుకు ముప్పు ఉన్న నేపథ్యంలోనే ఎన్ఎస్‌జీ భద్రత కల్పించారని లూథ్రా కోర్టుకు తెలిపారు. కేంద్రం కల్పించిన సెక్యూరిటీకి సంబంధించిన అంశంపై ఏపీ ప్రభుత్వం జోక్యం చేసుకునేందుకు అవకాశం లేదని కోర్టుకు విన్నవించారు. హౌస్ రిమాండ్‌కి సంబంధించి గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును లూథ్రా వివరించారు. ఇందుకు గౌతం నవలాఖ కేసును ఉదహరించారు.

# ఇప్పటి అరెస్టు ఆరంభం మాత్రమే..

### చంద్రబాబు అరెస్ట్ పై మంత్రి పెద్దిరెడ్డి



తిరుపతి : ఎన్నో అవినీతి కేసుల్లో ఉన్న చంద్రబాబు పాపాలు పండడం మొదలైంది.. ఆ అవినీతి చరిత్రలో ఇప్పటి అరెస్టు ఆరంభం మాత్రమే.. ఇంకా ఇతర అవినీతి కార్యకలాపాలపై విచారణ నివేదికలు బయటకు రాబోతున్నాయి.. ఆ అవినీతి గురించి ప్రజలకు తెలుసు కనుకనే చంద్రబాబు అరెస్టు పేరుతో తెలుగుదేశం చేపట్టిన బంద్ విఫలమైందని రాష్ట్ర విద్యుత్, అటవీ, భూగర్భ గనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. తిరుపతిలోని తమ క్యాంపు ఆఫీస్ లో ఈరోజు సాయంత్రం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చంద్రబాబు అరెస్టుకు ప్రజల మద్దతు లేదని ఈరోజు విఫలమైన బంద్ చాటి చెప్పిందన్నారు. పుంగనూరులో చంద్రబాబు అరాచకానికి నిరసనగా చిత్తూరు జిల్లాలో నిర్వహించిన బంద్ విజయవంతం కావడాన్ని గుర్తు చేసారు. కానీ చంద్రబాబు అరెస్టు అయినందుకు ఈరోజు తెలుగుదేశం చేపట్టిన బంద్ కు హెరిటేజ్ సంస్థ కూడా మూత పడలేదన్నారు. ప్రస్తుతం చంద్రబాబు అరెస్టు అయిన స్కామ్ లో వాస్తవాలు ఉన్నందుననే ఆయన అడ్వకేట్ కానీ, ఆయన మద్దతుదారులు కానీ ఇతర అంశాలను మాత్రమే చూపిస్తున్నారన్నారు. ఇటువంటి ఆయన చేసిన అవినీతి కార్యక్రమాలు ఇంకా ఎన్నో ఉన్నాయని, అన్నింటి నిగ్గు త్వరలో తేలుతుందని, నిజాలు ప్రజలకు తెలుస్తాయన్నారు. ఒకవిధంగా ఇప్పటి చంద్రబాబు అరెస్టు ఆరంభం మాత్రమేనని స్పష్టం చేసారు. జైలులో చంద్రబాబుకు ప్రాణభయం ఉందని దాఖలైన పిటిషన్ పై ప్రశ్నించగా ఆయన మరింత కాలం క్షేమంగా ఉండి చేసిన పాపాలకు ఇంకా శిక్షలు అనుభవించాలని కోరుకునే తాము ఆయన్ని ఏదో చేస్తామని చెప్పడం కేవలం రాజకీయలబ్ది కోసమేనన్నారు.

# ఐరాస భద్రతా మండలిని విస్తరించాలి..

### ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



ఢిల్లీ: ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు చేశారు. ఐక్యరాజ్యసమతి భద్రతా మండలిని వెంటనే విస్తరించాల్సిన అవసరం ఎంతో ఉందని పేర్కొన్నారు. అలాగే అన్ని అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు అత్యవరసరమని చెప్పారు. అలాగే ప్రపంచాన్ని భవ్యమైన భవిష్యత్తు దిశగా నడిపించేందుకు ఆయా సంస్థలు కొత్త వాస్తవ పరిస్థితులను ప్రతిబింబించేలా ఉండాలని సూచనలు చేశారు. అలాగే కాలానుగుణంగా మార్పులకు లోనుకానివి వాటి సమకాలినతను కోల్పోతున్నట్లు వివరించారు. ఆదివారం ఢిల్లీలో జరిగిన జీ20 శిఖరాగ్ర సదస్సులో భాగంగా వన్ ఫ్యూచర్ సెషల్‌లో ప్రధాని ప్రసగించారు. ఆ తర్వాత సదస్సు ముగింపు కార్యక్రమంలోనూ మాట్లాడారు. అంతర్జాతీయ సంస్థలు ఏవైనా కూడా ఇప్పటి అవసరాలను తీర్చే విధంగా ఉండాలని అన్నారు. అలాగే ఐక్యరాజ్య సమితి ఏర్పాటైనప్పుడు ఉన్న పరిస్థితులు వేరు.. ఇప్పుడు ఉన్న పరిస్థితులు వేరు అని అన్నారు. ఐక్యరాజ్య సమితి ఏర్పడ్డ కొత్తలో కేవలం 51 సభ్య దేశాలు మాత్రమే ఉండేవని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు వాటి సంఖ్య ఏకంగా 200 కు చేరుకుందని చెప్పారు. అందుకు తగ్గట్లుగానే భద్రతా మండలిని విస్తరించాలని పేర్కొన్నారు.

అలాగే ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాల్లో ఎన్నో మార్పులు చోటుచేసుకున్నాయని.. కానీ ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని శాశ్వత సభ్యదేశాల సంఖ్యలో ఎలాంటి మార్పులు జరగలేదని తెలిపారు. అలాగే ఐక్యరాజ్యసమితితో పాటుగా ఇతర అంతర్జాతీయ సంస్థల్లో సంస్కరణలు చేయాల్సిన అవసరాన్ని ఆయన వివరించారు. అలాగే ఈ ఏడాది నవంబర్ నెల చివరన జీ20 సదస్సును వర్చువల్‌గా నిర్వహించుకుందామని ప్రతిపాదన చేశారు.


# కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు నోటీసులు..!



ఢిల్లీ: కాంగ్రెజ్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్‌కు చెందిన న్యాయవాది లీగల్ నోటీసులు పంపారు. విపక్షాల కూటమి 'ఇండియా' పదంలో అశోకచక్రాన్ని చూపినందుకు మూడురోజుల్లోగా సమాధానం ఇవ్వాలని, సరైన జవాబు ఇవ్వకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామంటూ అవధేష్ తోమర్ పేర్కొన్నారు.అయితే, ఇటీవల మల్లికార్జున్ ఖర్గే తన ట్విట్టర్ హ్యాండిల్ ద్వారా వెబ్‌సైట్‌లో విపక్షాల కూటమి లోగోను విడుదల చేశారు. ఇండియా పదాల మధ్య అశోక చక్రం ఉన్నది. అయితే, ఏ రాజకీయ పార్టీ జెండాలపై, గుర్తులపై, లోగోలపై ఉండకూడదని న్యాయవాది పేర్కొన్నారు. అశోక చక్రం జాతీయ చిహ్నామన్నారు. ఈ మేరకు ఆయన లీగల్ నోటీసులను పంపారు అవధేశ్ తోమర్. మూడురోజుల్లోగా సమాధానం ఇవ్వకుంటే న్యాయపోరాటం చేస్తామన్నారు.

# వారు హిందువులకు చేసిందేమీ లేదు' బీజేపీపై రాహుల్ ఫైర్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 11: హిందూయిజంతో బీజేపీకి ఒరిగేది ఏమీలేదని, అసలు హిందువులకు వారు చేసిందేమీలేదని కాంగ్రెస్ ఎంపీ రాహుల్



గాంధీ ఆదివారం ఓ ఇంటర్వ్యూలో అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ (బీజేపీ), రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్)పై కీలక వ్యాఖ్యలు చేశారు. హిందూ మతంతో బీజేపీకి ఎటువంటి సంబంధం లేదు. తాను గీత, ఉపనిషత్తులతోపాటు అనేక హిందూ మత గ్రంధాలు చదివానని.. ఎక్కడా (బీజేపీ) హిందువుల గురించి ఏమీ లేదన్నారు. ఈ మేరకు రాహుల్ గాంధీ ఆదివారం నాడు ఫ్రాన్స్‌లోని సైన్స్ పీఓ యూనివర్సిటీలో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడారు. 'మీ కంటే బలహీనమైన వ్యక్తులను భయభ్రాంతులకు గురిచేయాలని లేదా హాని చేయాలని ఏ హిందూ పుస్తకంలో ఎక్కడా నేను చదవలేదు. అలాగే ఏ హిందూ పండితుడి నోటి వెంట నేను వినలేదు. హిందూ జాతీయవాది అనే పదం, ఆలోచన పూర్తిగా తప్పు. వారు 'హిందూ జాతీయవాదులు' కాదు. వారికి హిందూ మతంతో ఎలాంటి సంబంధం లేదని రాహుల్ గాంధీ తన ప్రసంగంలో పేర్కొన్నారు.




# చంద్రబాబు రిమాండ్ తో రగిలిన చంద్రగిరి నియోజకవర్గ టిడిపి శ్రేణులు






తిరుపతి రూరల్, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన న్యూస్): పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రిమాండ్ తో చంద్రగిరి నియోజకవర్గం తెలుగు తమ్ముళ్లు రగిలిపోయారు. చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసనగా ,.., టిడిపి అధిష్ఠానం బందుకు పిలుపునిచ్చిన నేపథ్యంలో చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి నేతృత్వంలో ఆ నియోజకవర్గంలోని ఆరు మండలాలలో నిరసనలు హోరెత్తాయి. చంద్రబాబు నాయుడు రిమాండ్ ను వ్యతిరేకిస్తూ తిరుచానూరు రోడ్డు సమీపంలోని వ్యవసాయ మార్కెట్ వద్ద తెలుగు తమ్ములతో కలిసి పులివర్తి సుధా రెడ్డి ధర్నా నిర్వహించారు. జగన్ సర్కార్ తీరును ఎండగట్టారు. ఈ క్రమంలోనే తిరుచానూరు పోలీసులు ఆమెను టిడిపి నాయకులను, కార్యకర్తలను అదుపులోకి తీసుకొని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. అలాగే పాకాలలో ఆందోళనకు దిగిన చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ ని కూడా పోలీసులు బలవంతంగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంలోనే పోలీసులకి తెలుగు తమ్ములకు మధ్య వాగ్వివాదం కూడా చోటుచేసుకుంది.

ఇకపోతే......

14 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి, ప్రతిపక్ష నేతగా తన కంటూ ఓ ప్రత్యేకను చాటుకున్న నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును చంద్రగిరి నియోజకవర్గ టిడిపి నాయకులు, కార్యకర్తలు ముక్తకంఠంతో ఖండించారు. ఇదంతా ప్రతీకారేచ్ఛతోనే సీఎం జగన్ ఈ ఘాతుకానికి వడిగట్టారంటూ ఆరోపించారు. ఏ మచ్చా లేని తమ అధినేత చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు. ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నారని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి శ్రేణులు హెచ్చరించారు.

దొంగలను వదిలేసి మా నాయకుడిని అరెస్టు చేయడం ఏమిటి. .? ఇది అప్రజాస్వామ్యం కాదా..!!!

– టిడిపి మహిళా నేత పులివర్తి సుధా రెడ్డి.

అవినీతి అక్రమాలకు పాల్పడి, తప్పించుకుని తిరుగుతున్న దొంగలను విడిచిపెట్టి నిజాయితీగా ఆంధ్రప్రదేశ్ కోసం పాటుపడ్డ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అరెస్టు చేసి, ఇబ్బందులకు గురిచేయడం అప్రజాస్వామ్యం కాదా అని చంద్రగిరి నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి పులివర్తి సుధా రెడ్డి అని జగన్ సర్కార్ పై ఫైర్ అయ్యారు.

వైసిపి అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆంధ్రప్రదేశ్లో అసలు ప్రాథమిక హక్కులు అమలు అవుతున్నాయా? అని ఆమె ప్రశ్నించారు. ప్రజలకు రాజ్యాంగం కల్పించిన వాక్ స్వాతంత్రం, స్వేచ్ఛ స్వాతంత్ర్యాలకు తూట్లు పొడిచి, కుట్ర, కుతంత్రాలకు, ప్రతీకార రాజకీయాలకు ఆజ్యం పోస్తూ రాష్ట్రంలో అలజడిని సృష్టిస్తోందని ఆమె ధ్వజమెత్తారు

చంద్రబాబును అరెస్ట్ చేసిన తీరును యావత్ ప్రపంచం తప్పుపడుతోందని ఆమె అన్నారు. తమ అధినేత నారా చంద్రబాబు నాయుడు కడిగిన ముత్యంలా బయటికి వస్తారని ఆశా భావం వ్యక్తం చేశారు.

రాష్ట్రంలో ధర్మాన్ని వధించారు...!!

చంద్రబాబు ఏం చేశారని అరెస్టు చేశారు. ?

పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్.

మా నాయకుడిని ఎందుకు అరెస్ట్ చేస్తారు ? ఆంధ్ర ప్రదేశ్ అభ్యున్నతికి పాటుపడిన ముఖ్య నేతలలో చంద్రబాబు ఒకరు అని చెప్పిన పులివర్తి వినీల్, ప్రతీకార రాజకీయాలకు శ్రీకారం చుట్టారని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో ఎంతో మంది అవినీతికి పాల్పడుతున్నారు ముఖ్యంగా చంద్రగిరి నియోజకవర్గంలో ఇసుక దందా చేసే వాళ్లని శాండల్ వుడ్ స్మగ్లింగ్ చేసే వారిని వదిలిపెట్టి ఏ తప్పు చేయని తెలుగుదేశం నాయకులని కార్యకర్తలని అరెస్ట్ చేస్తారా ???టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినీల్ అన్నారు.

ఇక్కడ స్థానిక కంటెస్ట్ చేస్తున్న నా తోటి వయసు ఉన్నా మోహిత్ ని అడుగుతున్న అసలు మహిళలకు గౌరవం ఇవ్వడం మీకు తెలుసా ???అని ప్రశ్నించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న తన తల్లి పులివర్తి సుధా రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేశారని నిలదీశారు. మేము అధికారంలో ఉన్నప్పుడు మీ తల్లి గారి గౌరవించిన విషయం ఒక్కసారి గుర్తు చేసుకోవాలి ఈ సందర్భంగా అని చెప్తున్నా. ప్రజల ఆశీస్సులతో టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు నిర్దోషిగా బయటకు వస్తారని వినీల్ ఆశాభావం వ్యక్తం చేశారు.

## పర్చూరునియోజకవర్గ వ్యాప్తంగా స్వచ్ఛందంగా బంద్



పర్చూరు, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్ట్, రిమాండ్ నేపథ్యంలో, పర్చూరు నియోజకవర్గ వ్యాప్తంగా, బంద్ ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర బంద్ కు టీడీపీ పిలుపు నేపథ్యంలో, ప్రజలు, వ్యాపారవర్గా లు, ప్రవేట్ సంస్థలు స్వచ్ఛందం గా బంద్ కు సహకరించాలని, తెలుగుదేశంపార్టీ బాపట్ల పార్ల మెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పిలుపునిచ్చారు. దీంతో పలు వ్యాపార వర్గాలు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్ కు మద్దతు ప్రకటించాయి. ఈ బంద్ కు జనసేన, సీపీఐ, లోక్ సత్తా, జైభీమ్ పార్టీలు సంపూర్ణ మద్దతును ప్రకటించాయి. బంద్ నేపథ్యంలో టీడీపీ శ్రేణులు రోడ్ల మీదకు వచ్చి, శాంతియుతంగా నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్‌కు, వైసీపీ ప్రభుత్వానికి వ్యతి రేకంగా నినాదాలు చేశారు. పర్చూరు, మార్టూరు, చిన్నగంజాం, ఇంకొల్లు, కారంచేడు, యద్దనపూడి మండలాల్లో, టిడిపి ముఖ్యనేతలను తెల్లవారు జామున, పోలీసులు అరెస్ట్ చేసి, పోలీస్ స్టేషన్లకు తరలించారు. మా ర్టూరులో బంద్ లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలను, పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని, పోలీస్ స్టేషన్ కు తరలించారు. పలుచోట్ల చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ పట్ల, తెలుగుదేశం పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. పలుచోట్ల బంద్ కు సహకరించాలని వ్యాపారులను, స్కూల్ యాజమాన్యాలను కోరడంతో, వారు సహకరించి బంద్ లో పాల్గొన్నారు.

## చంద్రబాబు అరెస్ట్ రిమాండ్ నేపథ్యంలో, యద్దనపూడిలో టిడిపి కార్యకర్త మృతి



పర్చూరు, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : తెదేపా అధినేత చంద్రబాబు అరెస్టుకు సంబంధించిన వార్తలు చూస్తూ, యద్దనపూడి గ్రామ ఎస్సీ కాలనీ చెందిన టెక్కం నాగేశ్వరరావు మృతి చెందాడు. ఉత్కంఠగా సాగిన కోర్టు తంతు, టీవీలో చూస్తూ, తెలుగుదేశం పార్టీ కార్యకర్త స్ట్రోక్ కు గురయ్యాడు. కుటుంబ సభ్యులు వెంటనే గుంటూరు జిజిహెచ్ కు తరలించారు. అక్కడ నాగేశ్వరరావు చికిత్స పొందుతూ మరణించాడు.గత రెండు రోజులుగా, చంద్రబాబు అరెస్టు విషయంలో, తల్లడిల్లిన ఆయన కోర్టు పరిసరాల్లో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు, విచారణ ప్రక్రియను, టీవీలో చూస్తూ ఆందోళనకు గురయ్యారు.ఈ పరిణామాలతో తెలుగుదేశంపార్టీ కార్యకర్త గుండె ఆగిపోయింది. ఆయనకు ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.ఒకరికి వివాహం కాగా,మరోకుమార్తె ఉద్యోగంకోసం ఎదురుచూస్తుంది.కుమారుడు గతంలో ప్రమాదంలో మరణించారు.

# బంద్...

(మొదటి పేజీ తరువాయి)

కృష్ణా జిల్లా :

ఉమ్మడి కృష్ణా జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ శ్రేణులు టీడీపీ నాయకులతో కలసి శాంతియుతంగా బంద్ లో పాల్గొన్నాయి. పలు ప్రాంతాల్లో టీడీపీ నేతలతో పాటు జనసేన నాయకుల్ని పోలీసులు అరెస్టులు చేశారు. విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ ని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తూర్పు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులతో కలసి నిరసనలో పాల్గొన్న రావి సౌజన్యను అరెస్ట్ చేశారు. గుడివాడలో నిరసన కార్యక్రమం చేపట్టిన శ్రేణులపై పోలీసులు అమానవీయంగా ప్రవర్తించారు. పామర్రులో తాడిశెట్టి నరేష్ తో పార్టీ మండల నాయకుల్ని ఉదయమే అరెస్టు చేసి స్టేషన్ లో నిర్బంధించారు. మైలవరం గుడివాడలో బూరగడ్డ శ్రీకాంత్ శాంతియుతంగా నిరసన చేపట్టగా పోలీసులు అరెస్టు చేశారు. మచిలీపట్నం, అవనిగడ్డ, తిరువూరు, పెనమలూరు, మైలవరం నియోజకవర్గాల్లోనూ పార్టీ నేతల అరెస్టులు కొనసాగాయి.

తూర్పు గోదావరి జిల్లా :

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్ ని ఉదయమే పోలీసులు గృహ నిర్బంధం చేశారు. మండపేట ఇంఛార్జ్ వేగుళ్ల లీలాకృష్ణ, అమలాపురం ఇంఛార్జ్ రాజబాబు, రామచంద్రపురం ఇంఛార్జ్ పొలిశెట్టి చంద్రశేఖర్ తదితరులను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కొత్తపేట ఇంఛార్జ్ బండారు శ్రీనివాస్, పీఏసీ సభ్యులు పితాని బాలకృష్ణ, రాజోలులో బొంతు రాజేశ్వరరావులు టీడీపీ శ్రేణులతో కలసి శాంతియుతంగా బంద్ నిర్వహించారు. రాజమండ్రి రూరల్ నియోజక వర్గం పరిధిలో, రాజమండ్రి నగరంలో, తునిలో శాంతియుత నిరసనలు చేపట్టిన జనసేన శ్రేణులను పోలీసులు అడ్డుకున్నారు. గిరిజన ప్రాంతం రంపచోడవరం, వి.ఆర్.పురంలలో బంద్ చేపట్టారు.

# చంద్రబాబుకు హాని జరిగితే జగన్ దే బాధ్యత

పర్చూరు, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అరెస్టు, రిమాండ్, వైసిపి ప్రభుత్వం కుట్రపూరితంగానే చేసిందని, చంద్రబాబు మచ్చలేని చంద్రుడి లా బయటకువస్తారని, తెలుగు దేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్య క్షులు, ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆత్మవిశ్వాసా న్ని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. కుట్రపూరితం గా జరిగిన అరెస్టులో, చంద్రబాబుకు ఏదైనా హాని జరిగితే, జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. చంద్రబాబు అరెస్టు, భద్రత పట్ల ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రము ఖులంతా ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. చంద్రబాబు కు ఏదైనా జరిగితే పూర్తి బాధ్య త జగన్ దేనన్నారు. చంద్రబాబు విషయంలో, అధికారులు జగన్ కళ్ళలో ఆనందం చూసేందుకు, అత్యుత్సాహం ప్రదర్శించారని మండిప డ్డారు. సీఐడీ వ్యవస్థను జగన్ జేబు వ్యవస్థగా మార్చారని ఎద్దేవా చేశారు. జేబు సంస్థ ద్వారా,చంద్రబాబును అరెస్టు చేసేందుకు కుట్ర జరి గిందన్నారు. స్కిల్ డెవలప్‌మెంట్ కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యకలాపాలకు సంబంధం లేదన్నారు. కార్పొరేషన్ కు ప్రభుత్వం నిధులు సమకూ రుస్తుందని, కార్పొరేషన్, సీమెన్స్ సంస్థకు మాత్రమే సంబంధం ఉ ంటుందని వెల్లడించారు. స్కిల్ డెవలప్‌మెంట్ సంస్థ ద్వారా, నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు, యువతకు ఉ పయోగపడేలా కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందన్నారు. వేలాదిమంది యువతకు, ఉ ద్యోగాలు కల్పించాలని గుర్తు చేశారు. సంబంధం లేని విషయంలో, కావాలనే కక్షపూరితంగా చంద్రబాబును అరెస్టు చేశారన్నారు. వైసీపీ పాలనలో రాష్ట్రానికి భవిష్యత్తు ఉ ండదన్నారు. చంద్రబాబు అరెస్టు విషయంలో, చట్టాల ప్రకారం జరగలేదని, జగన్ కళ్లల్లో ఆనందం



చూసేందుకు, అధికారులు అత్యుత్సా హం చూపా రన్నారు. అక్ర మ అరెస్టు కు, ప్రభుత్వ అధికార యంత్రాంగం, సిఐడి తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. ముఖ్య మంత్రిగా చంద్రబాబు, రాష్ట్రా న్ని అభివృద్ధి, సంక్షేమంలో అగ్ర భాగాన నిలిపాడన్నారు. గత నాలుగున్నర ఏళ్ళుగా రాష్ట్రాన్ని అంధకారంలోకి నెట్టార న్నారు. రాజకీయ కక్ష్య సాధింపులో భాగంగానే, అక్రమ అరెస్ట్ అని తేటతెల్లమేందన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టు, రిమాండ్ నేపథ్యంలో, బంద్‌కు సహకరించిన అన్నివర్గాల ప్రజలకు, వ్యాపార వర్గాలకు, ప్రైవేట్ స్కూల్ యాజమాన్యాలకు, సహకరించిన రాజకీయ పార్టీల నేతలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. నాయకుడి అరెస్టుకు నిరసనగా, గత మూడురోజులుగా నిద్రాహారాలు మాని, అండగా నిలిచిన తెలుగు దేశంపార్టీ కుటుంబసభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. నాయకులు, కార్యకర్తలు సంయమనం పాటించాలన్నారు.

## టిడిపి నాయకుడు వెనిగండ్ల అరెస్టు



గుడివాడ : టిడిపి నాయకుడు వెనిగండ్ల రామును పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. సోమవారం మోటూరులో గుండెపోటుతో మరణించిన టిడిపి కార్యకర్త కుటుంబాన్ని పర్మామరించి వస్తున్న వెనిగండ్ల రామును 2టౌన్ పోలీసులు అరెస్టు చేశారు. రాము అరెస్టును తెలుసుకున్న అయన వర్గీయులు 2టౌన్ పోలీసు స్టేషన్ వద్దకు చేరుకుని రాముని విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## నందివాడ ఎస్ఐని తక్షణం సస్పెండ్ చేయాలి: సీపీఎం నాయకులు ఆర్సీపీ రెడ్డి డిమాండ్




గుడివాడ : నందివాడ పోలీస్‌స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ శిరీషను తక్షణం సస్పెండ్ చేసి, ఆమె భర్త అశోక్ అనుమానాస్పద మృతిపై జుడిషియల్ విచారణ జరిపించాలని సిపియం నాయకులు ఆర్‌సిపి రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక సిపియం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో అయన మాట్లాడుతూ నందివాడ ఎస్ఐ భర్త అశోక్ మృతిపై అతని కుటుంబ సభ్యులు, బంధువులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఇది ముమ్మాటికీ హత్యనే అని, అశోక్ ది ఆత్మహత్య కాదని అతని బంధువులు పేర్కొంటున్నారన్నారు. అందువల్ల ఆమె ఈ కేసుపై ప్రభావం చూపకుండా తక్షణం ఆమెను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. శిరీషను సస్పెండ్ చేయకుంటే మృతుని కుటుంబానికి న్యాయం జరిగే అవకాశం లేదన్నారు. పోలీసు డిపార్టుమెంటు ఆమెకు సంబందించిన విషయం కావడంతో, ఆశాఖ అధికారులు కూడా పక్షపాతంతో వ్యవహరించే అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయంలో బాధితుడి కుటుంబ సభ్యులు కూడా ఎన్నో అనుమానాలు వ్యక్తం చేయడంతో జుడీషియల్ విచారణకు డిమాండ్ చేస్తున్నట్టు తెలిపారు. ఈ సమావేశంలో సిపియం నాయకులు శివనాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

## రైతును రాజు చేయడమే వైసీపీ ప్రభుత్వ లక్ష్యం

**వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి**

**రైతులకు ఉచితంగా వరి ఎద పెట్టే యంత్రాల అందజేత**




చీరాల, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : సంపూర్ణ సహకారం అందించి, ఆర్థికంగా స్థిరపరిచి, రైతులను రాజు గా చేయటమే, వైసీపీ ప్రభుత్వ లక్ష్యమని, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కావూరి రమణారెడ్డి అన్నారు. చీరాల మండలం, గవిని వారి పాలెం పంచాయతీ లోని, విజయలక్ష్మీపురం గ్రామంలో, గ్రామ సిరి వారు, ఐ.టి.సి. వారి సహకారంతో, రైతులకు ఉచితంగా వరి ఎదపెట్టే యంత్రాలను అంద జేశారు. ఈ సందర్భంగా చైర్మన్ రమణారెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆశయాల సాధనకు, చీరాల నియోజకవర్గ పరి ధిలో రైతాంగ సంక్షేమానికి, ఎమ్మెల్యే బలరామ్, వైసిపి ఇన్చార్జి వెంకటేష్ లు చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. రైతులకు ఉచితంగా అంద జేసిన యంత్రాలతో, వరి, మినుము, మొక్కజొన్న, వేరు శనగ విత్తనాలను కూడా ఎద పెట్టవచ్చని, గ్రామంలో పది మంది రైతులను, గ్రూపు గా తయారు చేసి, అందజేయడం జరిగిందని వివరించారు. కార్యక్రమంలో చీరాల ఏ.డి.ఏ.ఎఫ్రాయిమ్, ఆర్ బి కె చైర్మన్ రమణారెడ్డి, ఐటీసీ ప్రాజెక్టు మేనేజర్ శ్రీనివాస శాస్త్రి, ప్రకాశం, బాపట్ల జిల్లాల కోఆర్డినేటర్ ఉదయ భాస్కర్, ఏరియా కోఆర్డినేటర్ మహమ్మద్ బిక్కు, శ్రీనివాస రావు, వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు, రైతులు, ప్రకృతి వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సర్టిఫికెట్స్ పోయినవి

నా పేరు వనమాలి డానియల్ మాది వైజాగ్ కాంప్లెక్స్ రామనగర్ 4/8/23 రోజున మా ఇంటి నుండి ఉద్యోగరీత్యా ఇంటర్వ్యూకి వెళ్లగా మార్గ మధ్యలో శంకమఠం రోడ్ వద్ద దగ్గర బండి అపగా నా బైక్ కి ఉన్న నా సర్టిఫికెట్స్ బ్యాగ్ పోయింది నేను చదువుకున్న టెన్త్, ఇంటర్, డిగ్రీ ఒరిజినల్ సర్టిఫికెట్స్ దానిలోని ఉన్నాయి అవి ఎవరికైనా దొరికితే మాకు దయచేసి మాకు ఫోన్ చెయ్యగలరు అని మనవి చేసుకుంటున్నాను

**ఇట్లు**
**వనమాలి డానియల్**
**7207430156**

## ఎస్ఆర్ పురం మండల కేంద్రంలో ధర్నాకు దిగిన తెలుగు తమ్ముళ్లు



ఎస్ఆర్ పురం ,(ప్రజా పాలన- ప్రతినిధి): గంగాధర నెల్లూరు నియోజకవర్గ ఎస్ఆర్ పురం మండలం కేంద్రంలో చంద్రబాబు అక్రమ అరెస్టును ఖండిస్తూ మండల అధ్యక్షులు జయశంకర్ నాయుడు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సీఎం దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ధర్నా నిర్వహిస్తుండగా ఎస్ఐ షేక్షావలి సిబ్బందితో అడ్డుకొని ఆయనను మరియు టిడిపి కార్యకర్తలను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో చేయడం చాలా బాధాకరమని ఒక మచ్చలేని నాయకుడు చంద్రబాబు అని అన్నారు. అభివృద్ధి అంటే ఏమి స్వర్ణాంధ్ర సృష్టికర్త చంద్రబాబు అని ప్రజలు అంటారు. రాష్ట్రంలో రాష్ట్ర ప్రజలు ఎప్పుడు ఎన్నికల వస్తాయా ఎన్నికల్లో సైకిల్ కి గుర్తుకు ఓటు వేసి చంద్రబాబు నాయుడుని సీఎం చేయాలని చూస్తున్నారని అన్నారు. పార్టీ కార్యకర్తల మీద నాయకుల మీద భయపడేది లేదని తెలిపారు. జరగబోవు ఎన్నికల్లో టీడీపీ ప్రభుత్వం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. త్వరలోనే చంద్రబాబు బయటకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గుడివాడలో బంద్ ప్రశాంతం



గుడివాడ : నారా చంద్రబాబు అక్రమ అరెస్ట్ నిరసనగా టిడిపి బందు పిలుపునివ్వగా సోమవారం టిడిపి జనసేన నాయకులను పోలీసులు సోమవారం ఉదయం హౌస్ అరెస్టులు చేశారు. గుడివాడలోని వ్యాపారస్థులు, బ్యాంకులు, ప్రభుత్వ కార్యాలయలు, విద్యసంస్థలు, సినిమాహల్స్ బందుకు పూర్తిగా మూత పడ్డాయి, పట్టణంలో ఎంటు వంటి సంఘటనలు చేటు చేసుకోకుండ బందు ప్రశాతంగా నిర్వహించారు. టిడిపి ఇన్‌చార్జి మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావును హౌస్ అరెస్టు చేశారు. పట్టణంలో షాపులను మాయిస్తున్న టిడిపి, జనసేన నాయకులను పోలీసులు అరెస్టు చేశారు.

## చంద్రబాబు అరెస్టుతో కలత చెంది గుండె పోటుతో మృతి చెందిన టిడిపి కార్యకర్త



గుడివాడ : టిడిపి అధినేత చంద్రబాబు అరెస్టుతో కలత చెంది టిడిపి కార్యకర్త యార్లగడ్డ శ్రీనివాసరావు గుండెపోటుతో మరణించాడు. సోమవారం గుడివాడ రూరల్ మండలం మోటూరు గ్రామానికి చెందిన యార్లగడ్డ శ్రీనివాసరావు తెల్లవారు జామునా గుండెపోటుతో మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అయన మృతి వార్త తెలుసుకున్న టిడిపి నాయకుడు వెనిగండ్ల రాము మోటూరు వెళ్ళి కుటుంబ సభ్యులను పర్మామరించారు.

## క్రీడలను ప్రోత్సాహిస్తున్న క్లబ్ చర్యలు అభినందనీయం: మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని



గుడివాడ : క్రీడల ప్రోత్సాహానికి ది గుడివాడ క్లబ్ ఆధ్వర్యంలో తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) అన్నారు. ఆదివారం రాత్రి స్థానిక గుడివాడ క్లబ్ శతోత్సవ వేడుకల్లో ఆయన పాలొన్ని షటిలో పోటిలను ప్రారంభించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ బ్రిడ్జి గేమ్ లాంటి ఆటలు క్లబ్ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు గెలుచుకోవడం అభినందనీయమన్నారు. మరిన్ని క్రీడలను ప్రోత్సహించేలా క్లబ్ కమిటీ సభ్యులు కృషి చేయాలని సూచించారు. అనతరం షటిల్ పోటీల్లో విజేతలు గుడివాడ క్లబ్‌కు రూ. 10వేలు, 2వ బహుమతి రూ. 7వేలు, 3వ బహుమతి, 5వేలు నగదు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో పద్మావతి, క్లబ్ ఉపాధ్యక్షుడు గుత్తా నాని, కార్యదర్శి చింతపల్లి ప్రసాదు, కోశాధికారి అడపా జగదీష్(పండు), వైసిపి రాష్ట్ర నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పార్స్ ఆధ్వర్యంలో రాబోయే కొత్త రాజకీయ పార్టీ కి జమ్మలమడుగు నియోజకవర్గం నుండి కొమ్ము రఘురాములు



విజయవాడ 11 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి కొమ్ము రఘురాములు ని జమ్మలమడుగు నియోజకవర్గం అధ్యక్షులు గా ముండ్లపాటి పిచ్చయ్య నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, కొమ్ము రఘురాములు కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్సర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా కొమ్ము రఘురాములు కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు.

## కడప పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా ఎస్ ఇమామ్ బాషా



విజయవాడ 11 సెప్టెంబర్ ప్రజాపాలన ప్రతినిధి: పూలే అంబేడ్కర్ రాజ్యాధికార సమితి యొక్క ఆశయాలను సాధించడానికి ఏర్పాటు చేయబోయే కొత్త రాజకీయ పార్టీకి ఎస్ ఇమామ్ బాషా ని కడప పార్లమెంటరీ ప్రధాన కార్యదర్శిగా కొమ్ము రఘురాములు నియమించారు. ఈ సందర్భంగా నేషనల్ చైర్మన్ డా. కె. శివ భాగ్యారావు బహుజన, ఎస్ ఇమామ్ బాషా కి శుభాకాంక్షలు తెలిపారు. స్టీరింగ్ కమిటీ, స్టేట్ కమిటీ, స్టేట్ కన్వీనర్, అబ్సర్వర్స్ , స్టేట్ ట్రెజరర్ మరియు అన్ని కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఎస్ ఇమామ్ బాషా కి అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలియజేశారు

## చౌడేపల్లిలో కోలాహలంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు : చిత్తూరు ఎంపీ ఎన్ రెడ్డప్ప



చౌడేపల్లి సెప్టెంబర్ 11 ప్రజా పాలన : దేశ రాజకీయాల్లో లోక్సభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి సంచలన వ్యక్తిగా చరిత్రకు ఎక్కారని చిత్తూరు ఎంపీ ఎన్ రెడ్డప్ప కొనియాడారు సోమవారం ఎంపీ మిధున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చౌడేపల్లి పట్టణంలో వేడుకలను కోలాహలంగా నిర్వహించారు.

చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ ఆధ్వర్యంలో దేవాలయాల్లో అభిషేకాలు బస్టాండు లో భారీగా అన్నదాన శిబిరాన్ని నిర్వహించారు అంతేకాకుండా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి 60 అడుగుల కటౌట్ ను బస్టాండులో ఏర్పాటు చేశారు చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము ప్రతి ఇంటికి కేక్ ను కట్ చేసి పంపించారు వీరితోపాటు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమంతో పాటు రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ రెడ్డప్ప ప్రసంగిస్తూ చిన్న వయసులోనే పార్లమెంటు బ్యానర్ స్పీకర్గా నియమితులైన ఎంపీ వెంకట మిథున్ రెడ్డి దేశంలోనే అత్యున్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించారని అదేవిధంగా మరిన్ని పదవులు అలంకరించి అత్యున్నత శిఖరాన్ని అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు. పేద బలహీన వర్గాల అభివృద్ధికి ఎంపీ మిథున్ రెడ్డి చేస్తున్న సేవలను పలువురు వక్తలు కొనియాడారు వైకాపా ధర్మవరం పరిశీలకులు పెద్దిరెడ్డి జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి సీనియర్ నాయకులుమిద్దింటి శంకర్ నారాయణ రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహారెడ్డి యాదవ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరదా గోవిందయ్య గడ్డం వారి పల్లి ఎంపీటీసీ తొండ శ్రీరాములు వైకాపా యువ నాయకులు పవన్ రాయల్ హరీష్ రాయల్ గ్రంథం మంజునాథ్ వైకాపా నాయకులు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పెద్దఎరికిపాడ్డు గొతులు పూడ్చలని జనసేన నాయకుడు ఆర్కె నీటిలో మోకాళ్ళపై నిలబడి నిరసన



గుడివాడ : పెదఎరుకపాడు వార్డులోని వార్పుపు లోని రోడ్డు గొతులు పడి వార్షపు నీరు నిలబడి పోవడంతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను మున్సిపల్ అధికారులకు తెలిపిన పట్టించుకోక పోవడంతో జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అధ్వర్యంలో వర్షంలో మోకాలు మీద నిరసన తెలిపారు. సోమవారం జనసేన అర్‌కె అధ్వర్యంలో స్థానిక పెదఎరుకపాడు వార్డులోని వార్పు వద్దగల రోడ్డు గుంతలమయంతో నీటితో నిడిపోయి, వీధిలైట్లు కూడ లేకపోవడంతో నీటిలో మోకాళ్ళపై నిలబడి నిరసన తెలిపారు. ఈ సందర్బంగా అర్‌కె మాట్లాడుతూ వార్పు వద్ద ఉన్నరోడ్డు వల్ల రైల్వే ప్రయాణికులు, విద్యార్థులు, నీటివల్ల మునిగిపోయిన రోడ్డులో పడిపోయి అసుప్రతి పాలైయరన్నారు. అనేక మార్లు ఈ విషయమై అధికారులు దృష్టికి తీసుకు వెళ్ళిన పట్టించుకోలేదని అవేదన వ్యక్తం చేశారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ విన్నతి పత్రాని అందజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్ ,నూనె అయ్యప్ప, దివిలి సురేష్, పందిళ్ళ శీను, గంట అంజి, చరణ్ తేజ్, శివ, చరణ్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బహుజన ఆటో డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ఆవిష్కరణ



తిరుపతి జిల్లా, పాకాల మండలం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన న్యూస్): స్థానిక పాకాల పట్టణంలో ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా అంబేద్కర్ భవన్ ఆధ్వర్యంలో అంబేద్కర్ భవనం మాజీ అధ్యక్షులు ఆనందయ్య గారుచేతుల మీదుగా బహుజన ఆటో స్టాండ్ లో, బహుజన ఆటో డ్రైవర్ వెల్ఫేర్ అసోసియేషన్ లోగో ను ఆవిష్కరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో బహుజన ఆటో డ్రైవర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పి.నాగరాజా మరియు ఆటో డ్రైవర్స్ సభ్యులు తోపాటు, అంబేద్కర్ భవనం కార్యదర్శి గణేష్, ఉపాధ్యక్షుడు పి.నాగరాజా, ట్రెజరర్ ప్రసాద్.పి, ఆంజనేయులు, ఎం శ్రీనివాసులు, ప్రభు టీచర్, నరసింహులు, ప్రభాకర్ తదితరులు పాల్గొని జయప్రదం చేశారు.

## శ్రీ మాతమ్మ ఆలయ నిర్మాణానికి రూ.50 వేలు విరాళం అందజేసిన తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి



తిరుపతి రూరల్ మండలం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన న్యూస్)బీ చిన్నగొట్టిగల్లు మండలం చిగరాల చెరువులో శ్రీ మాతమ్మ తల్లి నూతన ఆలయ నిర్మాణానికి తుడా ఛైర్మెన్ చెవిరెడ్డి మోహిత్ రెడ్డి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. సోమవారం తుమ్మలగుంటలోని ఆయన నివాసం ఆలయ నిర్వాహకులకు విరాళం నగదు మొత్తాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామ ప్రజల్లో ఐకమత్యాన్ని, సంస్కృతి సాంప్రదాయాలకు ఆనవాళ్లుగా ఆలయాలు నిలుస్తున్నాయని తెలిపారు. ఈ క్రమంలో ఆలయ నిర్వహకులు మోహిత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చిన్నగొట్టి గల్లు సర్పంచ్ మనోహర్, భాస్కర్ రెడ్డి, నిర్వహకులు జగన్నాథం, సురేంద్ర ,రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాపాలన

## సంపాదకీయం

మంగళవారం 12, సెప్టెంబరు 2023

### అసలు సనాతన ధర్మం అంటే ఏమిటో ప్రధాని మోదీకి తెలుసా?

సనాతన ధర్మం అంటే ఏమిటో దానిని నిర్మూలిస్తానన్న ఉదయనిధికీ తెలియదుబీ రోజుకు పదిసార్లు దానిని ఉచ్చరించే నరేంద్ర మోదీకి తెలియదు. ఇద్దరూ దాన్ని రాజకీయ అవసరాల కోసం వాడుకుంటున్నారు. ధర్మాన్ని ఎవరూ కూకటివేళ్లతో పెకలించలేరనీ, అది మనుష్యుల ఆత్మ లోపల ఉంటుందని తెలియని కుర్ర నాయకుడు, ఆ ధర్మాన్ని మేమే రక్షిస్తున్నామని ప్రజలకు అబద్ధపు ప్రమాణాలు చేస్తూ అధర్మాలు చేస్తున్న వృద్ధ నాయకుడూ–ఇద్దరూ ఇదేమిటో తెలుసుకోవాలంటే వేదాలు చదవాలి.వేదాలు ప్రవచించిన ధర్మమే సనాతన ధర్మం! అసలు 'సనాతన' అన్న పదానికి అర్థం తెలిసిన వాడెవడూ అంత తెలివి తక్కువగా మాట్లాడడు. 'పురాతన' అంటే జరిగిపోయింది, భూతకాలం. ఆ పదంలోంచే పురాణం అన్న పదం వచ్చింది. 'అధునాతన' అంటే ఇప్పుడు జరుగుతున్నది. కానీ ఇది కూడా కొంత కాలానికి పురాతనం అయిపోతుంది. మరి సనాతన ఈ రెండూ కాదు. ఇదివరకూ ఉందిబీ ఇప్పుడూ ఉంది ఎప్పుడూ ఉంటుంది.ఎప్పుడూ ఉండునది, స్థిరమై ఉండునది, నియతమై ఉండునది, నాశనము లేనిది. ఇవీ సనాతన అన్న పదానికి ఉన్న అర్థాలు. అందుకే శివుడిని సనాతనుడు అంటారు.అయితే, ప్రజలంతా ఉదయనిధి అన్న మాటతో ఆందోళన చెందుతున్నారు, భయపడిపోతున్నారు. ఇక సంప్రదాయాన్ని నెత్తినేసుకొని మత మౌఢ్యాన్ని ప్రదర్శించే భారతీయ జనతా పార్టీ సరేసరి! ప్రధానమంత్రి సహా ఆ మాటను తిప్పికొట్టండని పిలుపునిస్తున్నారు. నిజానికి అంత కకావికలమైపోవలసిన పనేమీ లేదు. 700 ఏండ్లు విదేశీ రాజులు, 400 ఏండ్లు యూరోపియన్ వలస రాజులు చేయలేనిది ఉదయనిధి ఒక్కడే చేస్తాడా? తండ్రి ముఖ్యమంత్రి అవగా తాను మంత్రినైనంత తేలికైన పనా సనాతన ధర్మాన్ని నిర్మూలించటం? చాలా హాస్యాస్పదం! ఇప్పుడు మొత్తానికి బీజేపీ వారికి తమిళనాట ఓట్ల పోలరైజేషన్‌కు మంచి సాకు దొరికింది. ఇక ఎన్నికల ప్రసంగాల్లో మోదీ ఈ మాట తప్పక సాగదీస్తారు. అయితే వారినడిగే ప్రశ్నలు కూడా చాలా ఉన్నాయి.సనాతన ధర్మం అంటే నాగరికత. నాగరికత అంటే ఇద్దరి మధ్య ఏ తేడాలు, అంతరాలు, భావ జీవ వైవిధ్యాలున్నా వాటిని గౌరవించి తోటి మనిషిని ప్రేమించటం, రక్షించటం, సహాయం చేయటం. సనాతన ధర్మం అంటే జీవకారుణ్యం, సహజీవన సంతోషం, మనకున్న ధనం, అధికారం, స్థాయిని బట్టి మన కుటుంబాన్నే కాకుండా సమాజంలోని అందరికీ సహాయపడటం, మంచి మనుషులుగా మసలటం. ఒక ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించటం. ఇతరులకు మన తాహతును బట్టి సహాయం చేయటం. మరి మోదీ అత్యంత శకిమంతమైన స్థాయిలో ఉన్నారు. తొమ్మిదేండ్ల పాలనలో ఏ చెడును ఖండించారు? ఎంతమందికి సహాయం చేశారు? 40 లక్షల మరుగుదొడ్లు కట్టామని, 50 లక్షల ఇండ్లు కట్టామని చెప్పుకొంటున్నారు. పోనీ నమ్ముదాం! అంతేనా 9 ఏండ్ల పాలనలో చేసేవి? విపక్ష పాలిత రాష్ట్రాలలో ఎంత చిచ్చుపెట్టారు? ఛత్తీస్‌గఢ్ గిరిజనుల నష్టాలేమిటి? ఎన్నికల్లో గెలిచిన ఎన్ని ప్రభుత్వాలు కూల్చారు? ఎందరిని ప్రశాంతంగా వారి పాలనను చేయనిచ్చారు? ధర్మాన్నే అనుసరిస్తే ఆరు నెలలైనా మణిపూర్ రాష్ట్రం ఎందుకు మంటల్లోనే ఉంది? అసలు దేశంలోని ఇతర మతాల వారు ప్రశాంతంగా ఉన్నారా? దేశం సుభిక్షంగా ప్రగతిమార్గంలో ప్రయాణిస్తోందా? ఇవీ మోదీ ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు అడగాల్సిన ప్రశ్నలు! మరి సామాన్యుల జీవితాలకు దిశానిర్దేశం చేసి, సహాయ సహకారాలు అందించవలసిన రాజకీయ నాయకుల్లో అసలు సనాతన ధర్మం విలువలు పాటించేవారున్నారా అంటే ఉన్నారు. మనముందే ఉన్నారు. మన రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు. సనాతన ధర్మం సరిగ్గా చూడవచ్చుంటే నేడు తెలంగాణ రాష్ట్రం ఒక్కటే ఉదాహరణ.సనాతన ధర్మంలో ఏ ఇద్దరి మధ్య వివాదాలు ఉండకూడదు. తెలంగాణ ముఖ్యమంత్రి తన పాలనలో ఈ వివాదాలు సమసిపోవాలనే చూసి ఆంధ్ర రాష్ట్రానికి అవసరమైనప్పుడు ఎక్కువ సాగునీరిచ్చారు. ధర్మం అన్న దాంట్లో వివక్షకు తావు లేదు. తన పాలన కింద ఉన్న వాళ్లందరూ, మిగతా వారు కూడా తనవాళ్లే అన్న భావన ఉండాలి. అలాగే మన ముఖ్యమంత్రి అన్ని మతాలనూ, కులాలనూ, గిరిజనులను, ఆఖరికి కరోనా సమయంలో కేంద్ర ప్రభుత్వం సహాయం నిరాకరించినా వలస కూలీలను ఆదుకున్నారు. అటువంటి వివక్ష లేని మనిషే సనాతన ధర్మి. విద్యార్థుల చదువుకు సహాయమే కాదు చేపలమ్ముకునే వారికి, కల్లు దుకాణాలకు, కూరగాయల వారికి– అన్ని కులాలకు, అన్ని వృత్తులవారికి సహాయం అందించటమే సనాతన ధర్మం, పాలకుడు చేయవలసిన పని. ఇక అందరికీ కడుపు నింపే కృషీవలుడికి, బట్టలిచ్చే నేతన్నకు ముందుగా సహాయం చేయమని వేదాలే చెప్పాయి. స్త్రీలకు, ముఖ్యంగా పేద స్థితిలో ఉన్నవారికి గర్భం దాల్చినప్పుడు, ప్రసవానికి, ఆ తర్వాత సహాయం చేయటమే సనాతన ధర్మం. స్త్రీలకు సమాజంలో రక్షణ కల్పించటం, వారికి హాని చేయచూసిన వారికి శిక్షించటం ధర్మం.పోలీసు శాఖను బలోపేతం చేయటంతో పాటు 'షీ' టీమ్స్‌ను పెట్టిన ఘనత మన సనాతన ధర్మి ముఖ్యమంత్రిదే! ప్రజాహితం కోసం గుడుల సంరక్షణ, పోషణ, ముఖ్యంగా యజ్ఞ యాగాదులు చేయటం సనాతన ధర్మంలోని భాగమే! అందుకే తెలంగాణ ప్రజలు కష్టాలు లేకుండా, ప్రశాంతంగా ఉన్నారు. పంటలు పండి తెలంగాణ సుభిక్షంగా వర్ధిల్లుతున్నది. ఆఖరికి మరణించినవారికీ ధర్మకార్యాలకు చక్కటి వైకుంఠధామాలు నిర్మించటం ఎంత పుణ్యకార్యం. సనాతన ధర్మంలో ప్రజలంతా కలసిమెలిసి ఉండాలి. ఎవరి భావాలు, ఎవరి మతం, కులం వారికి ఉంటాయి. వైవిధ్యాలు వైరుధ్యాలు కాకుండా, పరస్పర గౌరవంతో మెలగాలి. రెండేరకాల మనుషులను గుర్తించాలి. ప్రశాంతంగా బతుకుతూ ఇతరులను తూలనాడకుండా, వారికి హాని చేయని వారు. ప్రతి చిన్న విషయాన్ని (ఉదయనిధి మాటలలాగా) పెద్దగా చేస్తూ మనుషుల మధ్య చిచ్చుపెట్టేవారు. ఈ రకం వారిని శిక్షించాలి.అందుకే మన పురాతన చరిత్రలో శ్రీరాముడు, శ్రీకృష్ణుడు మనుషుల లాగా పుట్టినా, ధర్మాన్ని రక్షించి, మంచివారిని కాపాడి దేవుళ్లలాగా పూజలందుకుంటున్నారు. తనతో రాజ్యం పంచుకోవటానికి సోదర సమానులు పాండవులను నాశనం చేయాలనుకున్న కౌరవులు, తనకు సంబంధం లేని లోకాలకు వెళ్లి ఇంద్రుడిని జయించి, నవగ్రహాలను తన సింహాసనానికి కట్టేసుకున్న రావణుడు నశించారు. ఎందుకంటే ఎప్పటికైనా ధర్మం జయిస్తుంది, అధర్మం నశిస్తుంది. ధర్మానికున్న బలం తెలిసిన వారెవరూ ఆందోళన పడరు.

# భారతదేశంలో సాంస్కృతిక ఆర్థిక విధ్వంసం

ఆర్.ఎస్.ఎస్.భజరంగ్ దళ్, హిందూ మహా పంచాయితీలు, బిజెపి, భారతదేశంలో సాంస్కృతిక విధ్వంసాన్ని సాగిస్తున్నాయి. ముఖ్యంగా భారతీయుల జీవన వ్యవస్థల మీద విధ్వంసకర కాలనృత్యం చేస్తున్నాయి. హిందూ మతోన్మాదం నానాటికి పెచ్చరిల్లుతుంది. ముస్లింల మీద తీవ్రమైన అఘాయిత్యాలకు పాల్పడుతుంది. ముస్లింలు క్రైస్తవులు ఈ దేశ ప్రజలు కారు అని నిస్సిగ్గుగా వక్కాణిస్తుంది. నిజానికి ఆర్.ఎస్.ఎస్. స్వాతంత్ర భారతదేశ మొదట నిషేదిత సంస్థ. వీటన్నిటికి కారణం ఆర్.ఎస్.ఎస్. రూపకర్త ఒకడు అయిన గోల్వాల్కర్. హిందువులు ఒక్కరే ఈ దేశంలో పుట్టారు అని గోల్వాల్కర్ పేర్కొన్నారు. నిజానికి హిందూ శబ్దం భారతీయకాదు. హిందూ శబ్దం సింధు శబ్దం యొక్క అపభ్రంశ రూపం. అంతేగాక పారశీకులు సింధు అని పలకలేక హిందూ అని పలికారు. హిందూ శబ్దం వేదాలు, ఉపనిషత్తులు, దర్శనాలు, బ్రాహ్మణాలలో ఎక్కడ లేదు. భారత భగవాతాల్లో కూడా లేదు. శ్రీకృష్ణుడు నేను యాదవున్ని అని చెప్పుకున్నాడు కాని హిందువుని అని చెప్పుకోలేదు. శ్రీరాముడు నేను క్షత్రియున్ని అని చెప్పుకున్నాడు కాని హిందువునని చెప్పుకోలేదు. హిందువులు కొలిచే ఏ దేవుడూ నేను హిందువుని అని చెప్పుకోలేదు. హిందూ శబ్దం కృత్రిమమైనది. ఇది భారతీయమైన శబ్దం కాదు. ఇది భారతీయ భాషల్లో ఎక్కడ లేదు. నిజానికి భారతీయ జనతా పార్టీకి హిందూ జనతా పార్టీగా పేరు పెట్టుకునే ధైర్యం లేదు. భారతీయులు లౌకికవాదులు, అనేక జాతుల, సంస్కృతుల, జీవన విధానాల సమ్మేళనంతోనే భారతీయులు రూపొందారు. గోల్వాల్కర్ వ్రాసిన 'వి అండ్ అవర్ నేషన్ హుడ్ డిఫైన్డ్' పుస్తకంలో ఒక వాక్యం చూడండి. "మనం పుట్టకముందే తల్లి గర్భంలోనే హిందువులుగా ఉన్నాం. మనం హిందువులుగానే పుట్టాం, కాని మిగిలిన వాళ్లందరూ అంటే ముస్లింలు, క్రైస్తవులు ఊరూ పేరూలేని అనామకులుగా భూమి మీదకు వచ్చారు. సున్తీ జరిగితే ముస్లిం అవుతారు, బాప్తిజం జరిగితే క్రైస్తవులు అవుతారు. పుట్టుకతో వారేమి కాదు, హిందువులుగా మనం మాత్రం గర్భంలో ఉన్నప్పుడే అనేక సంస్కారాలు పొంది, హిందువులుగా తయారై అప్పుడు జన్మిస్తాం" అని గోల్వాల్కర్ రాశాడు. ఎంత అమానుషం! ఎంత అవాస్తవం అసలు మనిషి పుట్టుక గురించి, శాస్త్ర పరిజ్ఞానం గురించి తెలిసిన ఎవరైనా అబద్ధాలు రాయగలరా? నమ్మగలరా? బంచ్ ఆఫ్ థాట్స్‌లో ఇటువంటి విషయాలెన్నో ఎదురవుతాయి. బంచ్ ఆఫ్ థాట్స్ గ్రంథమంతా విద్వేషంతో కూడి వుంది. కాని అన్ని మతాల వారు భారతదేశంలోనే పుట్టారు. ఆయా కాలాల్లో ఆయా మతాలు స్వీకరించారు. మతం అనేది ఒక విశ్వాసానికి సంబంధించింది. మతం విద్వేషానికెల్తే భారతదేశంలో అంతః సంఘర్షణలు పెరుగుతాయి. నిజానికి భారతదేశంలో ఆర్ఎస్ఎస్ శక్తులు ఉత్పత్తి క్రమంలో లేవు. ఉత్పత్తి అనేది మానవాభ్యుదయానికి సోపానం. ఉత్పత్తేతరమైన జీవితం అభ్యర్థనకు దారి తీస్తుంది. అందుకనే ఆర్.ఎస్.ఎస్. భజరంగ్‌దళ్, బిజెపి శక్తులు దేవాలయాలను, స్వాములను, యోగులను, బాబాలను, ఆశ్రమాలను ఆశ్రయించి బతుకుతున్నారు. ఇవాళ భారతదేశంలో విద్య విధ్వంసమవడానికి కారణం ఈ మతోన్మాద శక్తులే. మరొక ప్రక్క కార్పొరేట్ దిగ్గజాలతో లోక్‌సభను, రాజ్యసభను నింపేసారు. ఆర్.ఎస్.ఎస్. విశ్వహిందూ పరిషత్, బి.జె.పి. ప్రభావం తెలుగు రాష్ట్రాల మీద కూడా వుంది. చిరుతపులులు పిల్లల్ని వేటాడుతున్న తిరుపతిలో రోజుకి 20 కోట్ల రూపాయల ఆదాయాన్ని పొందుతూ తిరుపతి లడ్డులతో, ఊరేగింపు సేవలో ప్రజలను రెచ్చగొడుతున్నారు. ప్రజలకు రక్షణ లేదు. పార్లమెంటులో వుండే వారి ఆస్తుల మీద పరిశోధన చేసినా అసోసియేషన్ ఫర్ డెమోక్రటిక్ రీఫార్మ్స్ (ఏడిఆర్) ఇలా వివరాలు ఇస్తున్నాయి.పెద్దల సభలో అత్యధిక ఆస్తులున్న ఎంపీలుగా తొలి రెండు స్థానాల్లో భారాస ఎంపీ బండి పార్థసారధిరెడ్డి, వైకాపా ఎంపీ ఆళ్ల అయోధ్య రామిరెడ్డిలు నిలిచారు. పార్థసారధిరెడ్డి ఆస్తుల విలువ రూ. 5,300 కోట్లు కాగా అయోధ్యరామిరెడ్డి ఆస్తుల విలువ రూ.2,5,77 కోట్ల మేర వుంది. రాజ్యసభలో 225 మంది సభ్యుల ఆస్తుల విలువ రూ. 18,210 కోట్లు కాగా... అందులో వీరిద్దరి సంపదే 43.25 శాతం వుంది. భారాస, వైకాపాలకు చెందిన 16 మంది ఆస్తుల విలువలో వీరి వాటా ఏకంగా 86.02 శాతం. తర్వాతి స్థానంలో రూ. 1001 కోట్లతో అమితాబ్ బచ్చన్ భార్య, సమాజ్‌వాదీ పార్టీ ఎం.పి., జయాబచ్చన్ నిలిచారు. ప్రస్తుత రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్న 233 మంది సభ్యుల్లో 225, మంది అఫిడవిట్‌లను పరిశీలించి ఏడీఆర్ సంస్థ ఈ వివరాలు వెల్లడించింది. రాజ్య సభలో అతిపెద్ద పార్టీలుగా ఉన్న భాజపా (85), కాంగ్రెస్ (30) లకు చెందిన 115 మంది సభ్యుల మొత్తం ఆస్తుల విలువ రూ. 4.128 కోట్లయితే, భారాస (7) వైకాపా (9)లకు చెందిన 16 మంది సభ్యుల ఆస్తి విలువ రూ. 9157 కోట్ల మేర నమోదైంది. ఈ వివరాలను మనం చూస్తే పార్లమెంట్ నిండా పెట్టుబడిదారులు, కాంట్రాక్టర్లు, బ్యాంకులకు డబ్బులు ఎగదోసినవారు పార్లమెంట్‌ను ఆక్రమించారని మనకర్థమవుతుంది. ఆయా రాష్ట్రాల్లో పరిపాలిస్తున్న ముఖ్యమంత్రులను, మంత్రులను అవినీతి ఊబి కేసుల్లో ఇరికించి వారిని కూడా తమ గుప్పెట్లో పెట్టుకోవడం మనం చూస్తున్నాం. నిజానికి కులాంతర వివాహం అనేది రాజ్యాంగ బద్ధమైన చర్య. మరి కులాంతర, మతాంతర బాధితులను ఆర్.ఎస్.ఎస్. మూకలు ఎందుకు వధిస్తున్నారు? ఎంతోమంది దళిత విద్యార్థులను అగ్రవర్ణాల, అగ్రకులాల వారిని ప్రేమించారని నెపంతో దారుణంగా చంపి కులాంతర వివాహ వ్యవస్థను ధ్వంసం చేయాలని చూస్తున్నారు. నిజానికి భారతీయ ఋషులందరూగా చెప్పబడుతున్న వారు ఎవరిని వివాహమాడారు? వశిష్ఠుడు అరుంధతిని పెళ్లాడలేదా? మనం చరిత్రలోనికి వెళ్తే అంబేద్కర్ అన్నట్లు భారతదేశమంతా సంకరజాతే. ఆ విషయాన్ని ఒప్పుకోలేక హిందువులందరు ఒక జాతని చెప్పుకున్నారు. ఇకపోతే ఈ వంశతత్వం, జాతి తత్త్వం, వర్ణ తత్త్వాలే భారతదేశంలో విభిన్న జీవన విధానాలకు పునాదులు వేసాయి. ఈ దేశానికి ఆర్యులు, పారశీ కులు, యవనులు, శకులు, కుషానులు, హూణులు, అహోములు, అరబ్బులు, తురుష్కులు ఇంకా ఎందరో వచ్చి స్థిరపడ్డారు. జాతి వైవిధ్యం, భాషా వైవిధ్యం అందువల్లనే కొట్ట వచ్చినట్లు కనబడుతోంది. 280 భాషలు, 500 మాండలీకాలు వాడుకలో వున్నాయి. జాతి ద్వేషం, భాషా ద్వేషం, కుల ద్వేషం, ప్రాంతీయ ద్వేషం, మాండలిక ద్వేషం, మత ద్వేషాలతో నిరంతరం పోట్లాడుకుంటూ వున్న దేశాన్ని గూర్చి అంబేద్కర్ లోతుగా సామాజిక సమతా భావనలను విశ్లేషణాత్మకంగా వివరించారు.కులాన్ని ఆధునికంగా పరిశోధిస్తున్న పరిశోధకులు వెలువరిస్తున్న చారిత్రక సత్యాలన్నిటికి పునాదులు అంబేద్కర్ కూర్చారు. డా॥బి.ఆర్.అంబేద్కర్ తన అపూర్వ పరిశోధనలో తేల్చిన అంశం: అస్పృశ్యత కుల నిర్మూలన కాకుండా నాశనం కాదు. కులము హిందూ మతము నిర్మూలింప బడకుండా నిర్మూలించబడదు. అందువలన సాంఘిక విప్లవం ద్వారా హిందూ మతాన్ని, కులాన్ని, అస్పృశ్యతను నిర్మూలించారని ఆయన సిద్ధాంతీకరించాడు.ఈ శాస్త్రీయ సిద్ధాంతానికి హిందూ సమాజమంతా తల్లడిల్లింది. దీనికి ప్రత్యామ్నాయంగా బౌద్ధ మతాంతీకరణ చెందాలనే అంబేద్కర్ పిలుపు మొత్తం మౌఢ్య కుడ్య ప్రాకారాలను కుదిపి వేసింది. కుల నిర్మూలమైన ప్రధానమైన పరిష్కారము రక్త సమ్మేళనం. 'కులాంతర, వర్ణాంతర వివాహ ఆచరణ కుల నిర్మూలనకు 'ప్రధాన వాహిక' అని అంబేద్కర్ చేసిన సిద్ధాంతాలకు హిందూ ధార్మిక లోకము హతాహతం అయ్యింది. ఈ సిద్ధాంతాలకు ప్రత్యామ్నాయ ప్రబోధాన్నివ్వాలని గాంధీ ప్రయత్నం చేశాడు. 1936 ఆగష్టు 15న గాంధీ అంబేద్కర్ 'కుల నిర్మూలనా' సిద్ధాంతాన్ని విభేదిస్తూ ఇలా వ్రాశారు. "వర్ణం, ఆశ్రమం అనేవి కులాలతో సంబంధం లేని వ్యవస్థలు, వర్ణం చెబుతున్నదేమిటంటే అనువంశీకమైన వృత్తులను అనుసరించి ఎవరి తిండిని వారు సంపాదించుకోవాలని, మన హక్కుల్ని కాక, మన బాధ్యతల్ని వర్ణ ధర్మం నిర్వచిస్తుంది. మానవ సంక్షేమానికి అనుకూలంగా వుండే వృత్తులను ప్రతి మానవుడు అనుసరించాలని దీని ఉద్దేశ్యము.గాంధీ గారి ఆలోచనలను అంబేద్కర్ ఆనాడే ఖండించాడు. మీరు వైశ్యులయినప్పుడు మీరు వ్యాపార వృత్తినే చేయాలి కదా? రాజకీయాలలోకి ఎందుకు వచ్చారని ప్రశ్నించారు. అంతేకాదు జవహర్ నెహ్రూ కాశ్మీరీ పండిట్ కదా! పౌరోహిత్యం చేయకుండా ప్రధానమంత్రిని ఎందుకు కోరుకుంటారు? అలాగే రాజేంద్రప్రసాద్ గారు కాయస్థుడు కదా! వ్యవసాయం చేయకుండా ఆయన ఎందుకు రాజకీయ పదవులు కోరుకుంటున్నారు? నీకొక న్యాయం? దళిత బహుజన స్త్రీలకు ఒక న్యాయమా? ఆనాడే అంబేద్కర్ నిలదీసారు. ఈనాడు ఆర్.ఎస్.ఎస్., బి.జె.పి. రాజ్యాంగాన్ని రద్దు చేసి మతోన్మాద, కులోన్మాద సౌదం మీద భారతదేశాన్ని చీకటి రాజ్యంగా చేయాలని చూస్తున్నాడు. కానీ అది వారికీ సాధ్యం కాదు ఎందుకంటే ప్రపంచమంతా ఈ రోజు అంబేద్కర్ భావజాలంలోకి ప్రజాస్వామ్య లౌకికవాద, సామ్యవాద, శాస్త్రీయవాద, సిద్ధాంత భూమిక మీద పునర్నిర్మించబడుతుంది. ఆర్.ఎస్.ఎస్., బి.జె.పి.లు తిరోగమనంలో వున్నాయి. అందుకే ఈ సందర్భంగా లౌకికవాద, పురోగామి శక్తులందరు అంబేద్కర్ ఆలోచనా విధానంలో, భారతదేశ పునరుజ్జీవనానికి పాటు పడాల్సిన సమయం ఆసన్నమైంది. పోరాడితే ఏమీ లేదు బానిస సంకెళ్లు తప్ప.

డా॥ కత్తి పద్మారావు
దళిత ఉద్యమనేత

# 'పచ్చని బాట' పరిచిన సంతోషం

'ఒక్కొక్కరు మూడు మొక్కలు నాటాలి. మరో ముగ్గురితో మొక్కలు నాటించాలి' అనే ఒక చిన్న ప్రయత్నం రికార్డులను తిరగరాసింది.గాలి, నీరు, ఆహారం.. ఈ మూడు లేకుంటే మనిషి మనుగడే ప్రశ్నార్థకం! ఈ మూడు కచ్చితంగా మనిషికి సమపాళ్లల్లో లభించాలంటే మొక్కలు కావాలి. మొక్కలే లేకుంటే గాలి లేదు. గాలి ఆధారంగా ఏర్పడే మేఘం లేదు. గాలి కారణంగా కరిగే మేఘం లేదు. మేఘంగా కరిగి కురిసే చినుకూ లేదు. కానీ ఈ మొక్కల విలువను కొంతమంది మాతమే గుర్తెరిగారు. వారే చరిత్రలో నిలిచిపోయారు.చిన్నప్పుడు పుస్తకాల్లో అశోకుడు మొక్కలు నాటించెనని చదివినప్పుడు మొక్కలు నాటిస్తే పుస్తకాల్లో పాఠాలుగా చెప్పడం ఏమిటని అనుకునేవాళ్లం. కానీ ఇప్పుడు పరిస్థితిని చూస్తుంటే పాఠ్యాంశంగా రూపొందించడంలో తప్పులేదనిపిస్తున్నది. అశోకుడి గురించి నేను పుస్తకాల్లో చదువుకున్నదే. సుందర్‌లాల్ బహుగుణ గురించి కూడా అదేవిధంగా తెలుసుకున్నాను. మా ఖమ్మం జిల్లాలో వనజీవి రామయ్య అనే ప్రకృతి ప్రేమికుడు ఈ కాలం నాటి వాడు కాబట్టి మొక్కలను నాటి వృక్షాలుగా పెంచితే ఎంతటి స్వీయానుభూతి ఉంటుందో దగ్గరుండి చూశాను. కానీ మనసులో ఏదో వెలితి, ఇంకేదో కొరత. అప్పుడు నాకు లభించిన సమాధానం రాజ్యసభ ఎంపీ జోగినపల్లి సంతోష్‌కుమార్.మన పూర్వీకులు 'వృక్షో రక్షతి రక్షితః' అన్నారు. ఈ మాటను ఆచరించేందుకు సంతోష్‌కుమార్ పడుతున్న తపన అంతా ఇంతా కాదు. కేవలం మొక్కలు పెంచేందుకు గ్రీన్ ఇండియా చాలెంజ్‌ను స్థాపించడం అంటే మాటలు కాదు. దీని ద్వారా ఆయన లక్షల మందిని కదిలించారు. కోట్ల మొక్కలు నాటించారు. అందుకోసం నిరంతరం అకుంఠిత దీక్షతో పరిశ్రమిస్తున్నారు. ఒక మనిషి హరిత సంకల్పాన్ని ఇంకెలా అర్థం చేసుకోగలం? సెలబ్రిటీలతో మొక్కలు నాటించడం వెనుక అసలు కారణం హరిత లక్ష్యాన్ని బలంగా చాటడం, జనాల్లోకి మరింత ఉధృతంగా తీసుకెళ్లడం. పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటాలని పిలుపునివ్వడం, అడవిని దత్తత తీసుకోవడం, ఊరూరా ప్రతీ గుడిలో జమ్మి మొక్కలు నాటించడం.. సీడ్ బాల్స్ వేయడం, హరిత స్ఫూర్తిని కొనసాగిస్తున్న వ్యక్తులను సన్మానించడం.. మరీ ముఖ్యంగా వృక్ష జాతులను ఈ తరానికి పరిచయం చేస్తూ 'వృక్ష వేదం' అనే పుస్తకాన్ని రూపొందించడం.. ఇవన్నీ పచ్చదనం పట్ల ఉన్న దీక్షను చాటుతాయి.ఇక్కడ అదిమ రెడ్ ఇండియన్ల సామెత గుర్తుకు వస్తుంది– 'తరాలకు సరిపడా పోగేసుకున్నా తర్వాత.. విపరీతంగా సంపాదించిన తర్వాత.. నీకు అనిపిస్తుంది నువ్వు తినేందుకు ఏ డబ్బూ పనికిరాదని.. చిట్టచివరి గాలి కాలగర్భంలో కలిసిన తర్వాత.. చివరి నీటిబొట్టు ఆవిరయ్యాక అప్పుడర్థమవుతుంది నీకు సంపద ఎందుకూ ఉపయోగపడదని'. బహుశా ఇలాంటి పరిస్థితి ఎవరూ ఎదుర్కోవద్దనే సంతోష్‌కుమార్ ఈ హరిత యజ్ఞానికి నడుం బిగించినట్టున్నారు.



అందుకే ఈ దేశంలో లక్షల మంది నాయకులున్నప్పటికీ ఎవరూ చేయని గొప్ప కార్యకమాన్ని వ్యక్తిగా నిర్విఘ్నంగా నిర్వహిస్తున్న గొప్ప నాయకుడు సంతోష్‌కుమార్. బహుశా భారతదేశ రాజకీయ చరిత్రలో స్వాతంత్ర్యానంతరం ఒక సామాజిక ఆశయం కోసం (మొక్కల పెంపకానికి) ఇంతమంది ప్రజలను, ప్రముఖులను మమేకం చేసిన కొద్దిమంది నాయకుల్లో సంతోష్‌కుమార్ ఒకరనడంలో సందేహం లేదు.చుట్టూ ఉన్న వాతావరణం కాలుష్యకోరల్లో చిక్కుకుని, పర్యావరణమంతా నాశనమవుతుంటే ఎవ్వరూ పెద్దగా పట్టించుకోవడం లేదు. ఈ బాధ నుంచి పుట్టిందే 'గ్రీన్ ఇండియా చాలెంజ్'. ఇంతింతై వటుడింతై అన్నట్టు ఇవ్వాళ ఇది ప్రపంచమంతా వ్యాపించింది. ప్రపంచంలోని అన్ని ఖండాల్లో మొక్కలు నాటించిన ఏకైక ఉద్యమంగా 'గ్రీన్ ఇండియా చాలెంజ్' ప్రశంసలు పొందింది.ప్రపంచవ్యాప్తంగా సామాన్యుల నుంచి సూపర్‌స్టార్ల వరకు, ఆధ్యాత్మిక గురువుల నుంచి గ్లోబల్ లీడర్ల వరకు ఎందరో ప్రముఖులు గ్రీన్ ఇండియా చాలెంజ్‌లో పాల్గొన్నారు. అందరూ తమ వంతుగా దాని గొప్పతనాన్ని వివరించారు. వనజీవి రామయ్య, సాలుమరద తిమ్మక్క, జాదవ్ పయాంగ్‌తో పాటు బచ్‌పన్ బచావో ఆందోళన్ సంస్థ స్థాపకులు, నోబెల్ శాంతి బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, బహ్మకుమారి సమాజం, సద్గురు జగ్గీవాసుదేవ్, ఆర్ట్ ఆఫ్ లివింగ్ రవిశంకర్, బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ ఆండ్రూ ఫ్లెమింగ్ వంటి ఎందరో ప్రకృతి ప్రేమికులు గ్రీన్ ఇండియా చాలెంజ్ ఆశయాన్ని విశ్వవ్యాప్తం చేశారు.. 'ఒక్కొక్కరు మూడు మొక్కలు నాటాలి. మరో ముగ్గురితో మొక్కలు నాటించాలి' అనే ఒక చిన్న ప్రయత్నం రికార్డులను తిరగరాసింది. ఈ ఆలోచన హరిత ఉద్యమస్థాయికి చేరుకోవడం, ప్రపంచవ్యాప్తంగా ఉన్న భారతీయుల అపార కృషిని నిక్షిప్తం చేసే 'లిమ్కా బుక్ ఆఫ్ రికార్డ్'లో సంతోష్‌కు చోటు లభించడం అరుదైన విషయం. నాబోటి డాక్టర్లు కూడా తమ వంతుగా మొక్కలు పెంచుతున్నారు, పంచుతున్నారూ అంటే దానికి కారణం ఆయన ఇచ్చిన ప్రేరణే. ఆయన హరిత సంకల్పం గొప్పది కాబట్టే నాతో ఖమ్మం జిల్లావ్యాప్తంగా దేవాలయాల్లో జమ్మి మొక్కలు నాటించింది.

## కోలాహలంగా మిథున్ రెడ్డి జన్మదిన వేడుకలు: చిత్తూరు ఎంపీ ఎన్ రెడ్డప్ప



చౌడేపల్లి సెప్టెంబర్ 11 ప్రజా పాలన: దేశ రాజకీయాల్లో లోక్సభ ప్యానల్ స్పీకర్ రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డి సంచలన వ్యక్తిగా చరిత్రకు ఎక్కారని చిత్తూరు ఎంపీ ఎన్ రెడ్డప్ప కొనియాడారు సోమవారం ఎంపీ మిథున్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని చౌడేపల్లి పట్టణంలో వేడుకలను కోలాహలంగా నిర్వహించారు చిత్తూరు రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గాల యువజన అధ్యక్షుడు మిద్దింటి కిషోర్ ఆధ్వర్యంలో దేవాలయాల్లో అభిషేకాలు బస్టాండు లో భారీగా అన్నదాన శిబిరాన్ని నిర్వహించారు అంతేకాకుండా ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి 60 అడుగుల కటౌట్ ను బస్టాండులో ఏర్పాటు చేశారు చౌడేపల్లి సర్పంచ్ శ్రీరామ్ భరత్ వరుణ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరము ప్రతి ఇంటికి కేక్ ను కట్ చేసి పంపించారు వీరితోపాటు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ కళ్యాణ్ భరత్ ఆధ్వర్యంలో ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం తో పాటు రోగులకు పాలు పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీ రెడ్డప్ప ప్రసంగిస్తూ చిన్న వయసులోనే పార్లమెంటు బ్యానర్ స్పీకర్గా నియమితులైన ఎంపీ వెంకట మిథున్ రెడ్డి దేశంలోనే అత్యున్నత వ్యక్తిగా చరిత్ర సృష్టించారని అదేవిధంగా మరిన్ని పదవులు అలంకరించి అత్యున్నత శిఖరాన్ని అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు పేద బలహీన వర్గాల అభివృద్ధికి ఎంపీ మిథున్ రెడ్డి చేస్తున్న సేవలను పలువురు వక్తలు కొనియాడారు వైకాపా ధర్మవరం పరిశీలకులు పెద్దిరెడ్డి జడ్పిటిసి నడింపల్లి దామోదర్ రాజు ఎంపీపీ గాజుల రామ్మూర్తి సీనియర్ నాయకులుమిద్దింటి శంకర్ నారాయణ రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ సభ్యుడు కూరపర్తి అంజిబాబు మండల ఉపాధ్యక్షులు సుధాకర్ రెడ్డి నరసింహారెడ్డి యాదవ్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వరదా గోవిందయ్య గడ్డం వారి పల్లి ఎంపీటీసీ తొండ శ్రీరాములు వైకాపా యువ నాయకులు పవన్ రాయల్ హరీష్ రాయల్ గ్రంథం మంజునాథ్ వైకాపా నాయకులు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీ సభ్యులు పెద్దిరెడ్డి కుటుంబ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## స్కిల్ స్కామ్ కర్త, కర్మ, క్రియ చంద్రబాబే: ఎమ్మెల్యే పర్వత




జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే పర్వత శ్రీ పూర్ణచంద్ర ప్రసాద్ మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అరెస్టుపై కాకినాడ జిల్లా అన్నవరంలో ఘాటు వ్యాఖ్యలు చేశారు. స్కిల్ డెవలప్మెంట్ స్కామ్ లో కర్త, కర్మ,క్రియ చంద్రబాబేనని అన్నారు. చంద్రబాబుకు రిమాండ్ కాదు శిక్ష పడాలి అని మీడియా సమావేశం ద్వారా ఆయన తెలిపారురాజకీయ జీవితం ఆరంభం నుండి చంద్రబాబు ఎన్నో స్కాంలు, ఎంతో అవినీతికి పాల్పడ్డారని పేర్కొన్నారు.

## మండలంలో బందు విజయవంతం



గోకవరం సెప్టెంబర్ 11 ప్రజా పాలన: రాష్ట్రంలో నిరంకుషి పాలన కొనసాగుతుందని టిడిపి నాయకులు తెలిపారు .మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ సోమవారం తెల్లవారుజాము మండల నాయకులు గోకవరం ఆర్టీసీ కాంప్లెక్స్ వద్దకు చేరుకుని కొద్దిసేపు నిరసన తెలిపారు. నాయకులని గోకవరం పోలీసులు అరెస్ట్ చేశారు. మండలంలో టిడిపి చేపట్టిన బంద్ సోమవారం గోకవరం మండలంలో బంద్ సందర్భంగా కొత్తపెల్లి తిరుమలయపాలెం అచ్చుతాపురం గాదిలపాలెం రంప ఎర్రంపాలెం తంటికొండ లో పాఠశాలలు, కళాశాలలు, బ్యాంకులో మూసి వేయబడ్డాయి. గ్రామాల్లో చిరు వ్యాపారస్తులు బందుకు మద్దతు మద్దతు తెలుపుతూ నిరసన ప్రదర్శించారు టిడిపి నాయకులు తెలిపారు

## సీతానగరంలో చంద్రబాబు అక్రమ అరెస్టుకు నిరసన సెగ

**ఏగులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన టిడిపి శ్రేణులు**



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి :కాకినాడ జిల్లా జగ్గంపేట సెప్టెంబర్ 11: జగ్గంపేట మండలం సీతానగరం గ్రామంలో మాజీ ముఖ్యమంత్రి జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ పిలుపుమేరకు రోడ్డుపై టైర్లు తగలబెట్టి నిరసనస కార్యక్రమం నిర్వహించారు. ముందుగా గ్రామదేవత ఏగులమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి చంద్రబాబుకు బెయిల్ తొందరగా రావాలని మొక్కుకున్నారు. అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించి గ్రామంలో బందు సంపూర్ణం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక నిబద్ధత కలిగిన వ్యక్తి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ను విభజన ఆంధ్ర ప్రదేశ్ ను అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందని అమరావతి రాజధాని గా ఆయనను నమ్మి 35000 ఎకరాలు రైతులు ఇస్తే ఈరోజు ఈ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధాని అంటూ రాష్ట్రాన్ని ముక్కలు చేస్తున్నాడని చంద్రబాబును అరెస్ట్ చేస్తే రేపు రాబోయే ఎన్నికల్లో అవినీతి సొమ్ముతో గెలవచ్చని 43 వేల కోట్ల రూపాయలు అవినీతి చేసి 16 నెలలు జైలు శిక్ష చేసి తండ్రి శవాన్ని అడ్డుపెట్టుకుని శవరాజకీయాలు చేసి నువ్వా చంద్రబాబుని విమర్శించేది అని వారు తీవ్రంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీతానగరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## గండేపల్లి మండలంలో టిడిపి ఆధ్వర్యంలో బంద్ మద్దతు తెలియజేసిన జనసేన పార్టీ



కాకినాడ జిల్లా గండేపల్లి సెప్టెంబర్ 11: మాజీ ముఖ్యమంత్రి టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా టిడిపి బంద్ ప్రకటించడం జగ్గంపేట నియోజకవర్గం లో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో బంద్ జరిగింది. కాకినాడ జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు కోర్పు సాయితేజ, గండేపల్లి మండల టిడిపి అధ్యక్షులు పోతుల మోహనరావు ఆధ్వర్యంలో బంద్ సంపూర్ణంగా జరిగింది. ఉదయం నుంచి షాపులు, ప్రభుత్వ కార్యాలయాలు , స్కూల్స్ బ్యాంకులు మూసి వేయడం జరిగింది. ఈ బందుకు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ మద్దతు ప్రకటించడం తో గండేపల్లి మండల జనసేన అధ్యక్షులు గోన శివ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ బంద్ కు మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొనడం జరిగింది. జాతీయ రహదారిపై బైఠాయించిన తెలుగుదేశం పార్టీ శ్రేణులను గండేపల్లి పోలీసులు అడ్డుకొని 144 సెక్షన్ అమల్లో ఉన్న కారణంగా శాంతియుతంగా బంద్ నిర్వహించుకోవాలని పోలీసులు కోరడం జరిగింది. ఈ సందర్భంగా సాయి తేజ, మోహనరావులు మాట్లాడుతూ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఎక్కడ ఉందని అది అధికార పార్టీ చేతుల్లో తప్ప ఎక్కడా లేదని ఒక సచివాలయం మూసివేసిన, స్కూల్స్ మూసేసిన, ఎండిఓ ఆఫీస్ మూసివేసిన తప్పులేదు గాని ఈ ప్రభుత్వ పెద్దలు ఒక బ్రాందీ షాప్ మూస్తే తప్పని చెబుతున్నారు. వారికి ప్రజావ్యవస్థలు ఏమైపోయినా పర్లేదు కానీ ఆదాయం వచ్చే బ్రాందీ షాపులు మాత్రం తెరిచే ఉంచాలని కోరడం పై వారికి ఆదాయం పై ఉన్న శ్రద్ధ ప్రజల బాగోగులపై లేదని వారు తీవ్రంగా విమర్శించారు. మచ్చలేని నాయకుడు చంద్రబాబునే అరెస్టు చేసి జైలుకు పంపిన మీకు మమ్మల్ని కూడా అరెస్ట్ చేసుకోండని సాయి తేజ ,మోహన్ రావు లు అన్నారు ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో బొల్లారెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, ఇప్పర్ల బాబి, వెంపాటి రాజు, ఇ ప్పర్ల సురేష్ , రెడ్డి సుబ్బారావు, వెంపాటి సతీష్, దారా కాటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ పథకాన్ని అభాసు పాలు చేసిన సాయిరాం హాస్పిటల్ పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : .జై భీమ్ యమ్ ఆర్ పి యస్ కర్నూలు జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల గారి ఆధ్వర్యంలో ఎమ్మిగనూరు టౌన్ నందు ఉన్న సాయి రామ్ హాస్పిటల్ యాజమాన్యం, ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా చేపట్టిన ఆరోగ్య శ్రీ పథకాన్ని నిర్వీర్యం చేస్తూ, పేద రోగులను భయబ్రాంతులకు గురించేస్తూ ఆరోగ్య శ్రీ నిబంధనలకు విరుద్దంగా డబ్బులు వసూళ్లు చేస్తున్న సాయిరాం హాస్పిటల్ పైన చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని, ఈ రోజు స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గారికి, జిల్లా మెడికల్ హెల్త్ ఆఫీసర్ గారికి, మరియు ఆరోగ్య శ్రీ జిల్లా కోఆర్డినేటర్ గారికి ఫిర్యాదు చేసి ఈ సందర్బంగా జిల్లా అధ్యక్షులు ముత్తు సుమాల గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి గర్జి హనుమన్న మాట్లాడుతూ సమాజంలో చాలా మంది పేద ప్రజలు అనారోగ్యలకు గురై, చూపించుకోవడానికి డబ్బులు లేక చనిపోతున్న నిరు పేదలను రక్షించటానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మకమైన ఆరోగ్య శ్రీ పథకాన్ని ప్రవేశపెట్టింది.. ఈ పథకం ద్వారా చాలా మంది పేదలు ఖరీదైనా వైద్యం పొంది, వారి ప్రాణాలను నిలపెట్టుకొంటున్నారు అయితే ఈ ప్రతిష్టత్మకమైన పథకాన్ని కొన్ని కార్పొరేట్ హాస్పిటల్స్ ఆరోగ్య శ్రీ పథకాన్ని అభాసు పాలు చేయటం చాలా దౌర్భగ్యం. అందులో భాగంగానే ఎమ్మిగనూరు పట్టణంలో సాయిరాం హాస్పిటల్ నందు కూడా ఆరోగ్య శ్రీ పేరు తో ప్రజలనుండి అధిక వసూళ్లు చేయటం, పేసెంట్లను భయబ్రాంతులకు గురిచేసి బెడ్ చార్జీలు, మెడిసిన్ కొరకు డబ్బులు వసూళ్లు చేయటాన్ని జై భీమ్ యమ్ ఆర్ పి యస్ తీవ్రంగా ఖండిస్తుంది. కాబట్టి సాయిరాం హాస్పిటల్ పైన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని లేని పక్షములో జై భీమ్ యమ్ ఆర్ పి యస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టి, ఈ సమస్యను రాష్ట్ర వ్యాప్తంగా తీసుకెళ్లి, అలాగే ఆరోగ్య శ్రీ సీఈఓ గారి దృష్టికి కూడా తీసుకెళ్తామని మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రశాంత్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి సత్యన్న మాదిగ,ఎమ్మిగనూరు మండల అధ్యక్షులు అబ్రహం మాదిగ మరియు ఆరోగ్య శ్రీ బాధితులు పాల్గొనడం జరిగింది...

## సెప్టెంబర్ 28న దళిత రక్షణ కోసం విజయవాడలో మహాధర్నాను జయప్రదం చేయండి



ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : దేశంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దళితులపై దాడులు, దౌర్జన్యాలు, కుల వివక్షత, అంటరానితనం, తీవ్ర స్థాయిలో కొనసాగుతున్నాయని, వీటికి వ్యతిరేకంగా కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో సెప్టెంబర్ 28వ తేదీన విజయవాడలో నిర్వహిస్తున్న మహా ధర్నాను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి డి రామాంజనేయులు, పిలుపునిచ్చారు. ఈరోజు కెవిపిఎస్ వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో కెవిపిఎస్ మండల కార్యదర్శి తిక్కప్ప, అధ్యక్షులు మునుస్వామి, కెవిపిఎస్ నాయకులు ఉచ్చిరప్ప, పరమేష్ లతో కలిసి ఆయన మాట్లాడారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాల వలన దళితులకు రక్షణ లేకుండా పోయిందని నేటికీ గ్రామాల్లో కులవ్యక్షత, అంటరానితనం కొనసాగుతూనే ఉన్నాయని, దళిత రక్షణ యాత్ర కార్యక్రమంలో భాగంగా సెప్టెంబర్ 15వ తేదీన మండలంలో స్కూటర్ యాత్ర, సెప్టెంబర్ 22 నుంచి 25 వరకు జిల్లాలో జీపు జాత, సెప్టెంబర్ 28వ తేదీన విజయవాడలో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

## దుప్పట్లు పండ్లు పంపిణీ



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్. పాత వరాపురం గ్రామంలో రాజంపేట నియోజకవర్గం పార్లమెంటు సభ్యులు పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి జన్మదిన సందర్భంగా పాతవిరాపురంలో ప్రజలకు దుప్పట్లు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాతగుంట గురువారెడ్డి, ఎక్స్ ఎంపీటీసీ ముని రత్నం రెడ్డి, మోహన్ రెడ్డి, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ కమిటీ సమావేశం



పత్తికొండ ప్రజాపాలన ప్రతినిధి : వెలగపూడి అసెంబ్లీ కమిటీ హాలులో మహిళ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ కమిటీ చైర్మన్ పద్మావతి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో 11వ తేదీ సోమవారం కమిటీ సభ్యురాలు పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ హయాంలో అంగన్వాడి కేంద్రాలలో మౌలిక సదుపాయాలు, నాడు నేడు క్రింద నూతన భవనాలు నిర్మించడం జరిగిందని, గర్భిణీలకు ఇంటి వద్దకే సంపూర్ణ పోషణ పౌష్టిక ఆహార కిట్లు పంపిణీ చేశామని ఎమ్మెల్యే అన్నారు.

## గర్భిణీ స్త్రీలకు సూచనలు, సలహాలు



ఏర్పేడు ప్రజా పాలన న్యూస్.: ఏర్పేడు మండలం పాపా నాయుడు పేటలో సోమవారం ఉదయం గర్భిణీ స్త్రీలకు సూచనలు, సలహాలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రేణిగుంట సిడిపిఓ కృష్ణ మంజరి మాట్లాడుతూ గర్భిణి స్త్రీలు గర్భం ధరించిన తర్వాత సరైన ఆహారం తీసుకోవాలని అలా లేనిచో రక్తహీనతకు గురవుతారని తెలియజేశారు. గ్రామంలో దొరికే ఆకుకూరలు, కాయగూరలు విరివిగా తినడం వలన రక్తహీనతను తగ్గించుకోగలరు అని తెలియజేశారు. సందర్భంగా పాపా నాయుడు పేటసర్పంచ్ లలిత కుమారి మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు క్యారెట్, బీట్రూట్ మరియు ఆకుకూరలు, కాయగూరలు తగిన వ్యాయామం చేసుకొని ఆరోగ్యాన్ని కాపాడుకోగలరని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో అందజేసి పౌష్టికాహారం కిట్లు ప్రతి నిత్యం ఉపయోగించుకుని గర్భిణీ స్త్రీలలో ఉండే రక్తహీనతను తగ్గించుకోగలరని తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గర్భిణీ స్త్రీలకు క్రమం తప్పకుండా పౌష్టికాహారకిట్లు అంగన్వాడీ కేంద్రాలకు అందజేయడంతో రాష్ట్రంలోని గర్భిణీ మహిళలందరూ రక్తహీనత కాకుండా ఆరోగ్యాన్ని కాపాడుకుంటున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కందాడ, ముసిలిపెడు, చెల్లూరు, పాయల్ సెంటర్, గోవిందవరం, మునగల పాలెం వివిధ ప్రాంతాల అంగన్వాడి టీచర్లు భారతి, సుమతి వారందరూ పాల్గొన్నారు.

## చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చిన టిడిపి...

**నియోజకవర్గంలో బంద్ కు స్వచ్ఛందంగా సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు : పులివర్తి నాని...**



తిరుపతి జిల్లా, చంద్రగిరి, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన న్యూస్): చంద్రగిరి నియోజకవర్గంలో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అరెస్టును ఖండిస్తూ స్వచ్ఛందంగా షాపులు మూసివేశారు. కొందరు వైసిపి వారు బలవంతంగా షాపులు తెరవమన్నట్లు తెలిపారు. 40 ఏళ్ల సుదీర్ఘ ప్రయాణంలో రాష్ట్రానికి ఎంతో మేలు చేసిన మాజీ ముఖ్యమంత్రి కష్టాల్లో ఉన్నారు. కాబట్టి మేమే స్వచ్ఛందంగా షాపులు మూసివేస్తామని షాపు యజమానులు బంద్ కు సహకరించారు. బంద్ ప్రశాంతంగా జరగడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి పులివర్తి నాని గారు వారి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.

## నరసరావుపేట జనసేన పార్టీ ఆధ్వర్యంలో సయ్యద్ జిలాని నాయకత్వంలో.. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బందు కు. సంఘీభావంగా నిరసన ర్యాలీ..



పల్నాడు జిల్లా .నరసరావుపేట .సెప్టెంబర్ 11 (ప్రజా పాలన ప్రతినిధి.) నరసరావుపేట బస్టాండ్ సెంటర్లోని. ఉదయం 10 గంటలకు జనసేన పార్టీ కార్యాలయంలో. పార్టీ రాష్ట్ర కార్యదర్శి. ఇంచార్జ్. సయ్యద్ జిలాని ని. పార్టీ కార్యాలయంలో అరెస్ట్ చేయడం జరిగింది.. ఈ అరెస్టుకు నిరసనగా. జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు. బస్టాండ్ ముందు. మల్లమ్మ సెంటర్లో. రాస్తారోకో చేయటం జరిగింది. అనంతరం. శివుడి బొమ్మ సెంటర్. గడియార స్తంభం మీదగా. పల్నాడు బస్టాండ్ వరకు. నిరసన ప్రదర్శన. బందు పాటించాలని నాయకులు కార్యకర్తలు కోరడం జరిగింది... ఈ బందులో. పట్టణ అధ్యక్షులు జివిఎస్ ప్రసాద్. అద్దేపల్లి ఆనంద్ బాబు. ఈశ్వర్. %ూని% అధ్రుఫ్, ఆర్కే యాదవ్, శ్రీకాంత్, చెన్నుపల్లి సాంబ, నాగుల్ మీరా, రామారావు, కొండలు, శ్రీనివాసరావు, ప్రభు, హనుమంతరావు, గోవిందు, సాంబశివరావు, వీర మహిళలు మిరియాల సుబ్బమ్మ, దాసరి శివలీల, నిర్మల , దుర్గా కుమారి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి జనసేన చంద్రబాబు అరెస్టుపై నిరసన ర్యాలీ ధర్నా



కార్వేటి నగర్ మండలం(ప్రజా పాలన) టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ చంద్రబాబు అక్రమ అరెస్టుపై కొలగుంట చెక్పోస్ట్ నుండి బైక్ ర్యాలీతో కార్వేటినగరం గాండ్ల మిట్ట కూడలి వద్ద వరకు నిర్వహించారు. అనంతరం గాండ్ల మిట్ట కూడలి వద్ద రోడ్డుపై కూర్చొని ధర్నా చేశారు. ధర్నా చేస్తున్న ఘటన స్థలానికి చేరుకున్న సిఐ సత్యబాబు, ఎస్ఐ దస్తగిరి సిబ్బందితో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.అనంతరం నియోజకవర్గ ఇన్చార్జ్ డాక్టర్ థామస్ మీడియాతో మాట్లాడుతూ నిన్న జరిగిన ఘటనపై చాలా బాధాకరమని అన్నారు. మచ్చలేని నాయకుడు నెంబర్ వన్ సీఎంగా మాజీ సీఎం చంద్రబాబు అని అన్నారు. అభివృద్ధి పథంగా నడుస్తూ అభివృద్ధి చేస్తూ నా వ్యక్తిని చంద్రబాబు ను అక్రమంగా అరెస్టు చేసి జైలు పంపడం చాలా దారుణమని అన్నారు. కక్ష సాధింపు తోనే చంద్రబాబు అరెస్ట్ చేశారు. త్వరలోనే బయటికి వస్తారని తెలిపారు

## బంద్ కు పిలుపునిచ్చిన తెలుగుదేశం పార్టీ

### మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఇంటి వద్ద ఉద్రిక్తత

నందిగామ సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి ఆది వారం తెలుగుదేశం





పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడును రిమాండ్ విధించిన నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ నేతలు బగ్గుమన్నారు అనేక చోట నిరసన జ్వాలలు ఎగసిపడ్డాయి దాంట్లో భాగంగా పట్టణంలో పరిధిలో కూడా తెలుగుదేశం పా ర్టీ నాయకులు బంద్ కి పిలుపునిచ్చిన నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే సౌమ్య ఇంటి వద్ద హైడ్రామా నడిచిం ది ఆమె ఇంటి చుట్టూ పోలీసులు ఆదివారం నుంచి పహారా కాస్తున్న నేపథ్యంలో ఆమెను బయటికి రా కుండా నిర్బంధించారునిరసన చేయడానికి వెళుతు న్న సౌమ్యని పోలీసులు అడ్డుకున్నారుపోలీసులకు టీడీపీ శ్రేణుల మధ్య తోపులాట జరిగినది.

## స్కిల్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో ఈనెల 14న పల్నాడు జిల్లా నరసరావుపేట లో జాబ్ మేళా

పల్నాడు జిల్లా. నరసరావుపేట. సెప్టెంబర్ 11 (ప్రజా పాలన ప్రతినిధి.): డిపార్ట్మెంట్ ఆఫ్ స్కిల్స్ డెవలప్మెంట్ అండ్ ట్రైనింగ్ వారి అధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ మిని జాబ్ మేళను నిర్వహిస్తున్నారు . పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు మాట్లాడుతూ శ్రీ. లోతేటి శివ శంకర్ IAS, జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ వారి అధేశాలమేరకు సెప్టెంబర్ నెల 14-09-2023 వ తేదిన, .బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాల్, కలెక్ట్రేట్, ఎన్ఎస్పి కాలనీ, లింగంగుంట్ల, నరసారావుపేట, పల్నాడు జిల్లా నందు నవోదయం లో భాగంగా జాబ్ డ్రైవ్ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ మిని జాబ్ డ్రైవ్ ను నరసారావుపేట నియోజకవర్గ పరిసర ప్రాంత యువతి యువకులు అందరూ ఈ జాబ్ మేళా లో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొనవలసిందిగా తెలియజేశారు. ఈ జాబ్ మేళాకు సుమారు 3 కంపెనీలు పాల్గొంటున్నాయి, ఉదాహరణకు హెటిరో డ్రగ్స్, ఫ్లిప్ కార్ట్ మరియు ఎన్ఎస్ ఇన్స్ట్రుమెంట్స్ ఇండియా పివిటి ఎల్టిడి వంటి పలు రకాల కంపెనీలు హాజరవుతున్నాయి అని తెలియజేసారు. జీతం వారి విద్యార్హతను బట్టి సుమారు 10,000 - 25,000 రూపాయల వరకు ఉండవచ్చని తెలిపారు. ఈ జాబ్ డ్రైవ్ కు ఎస్ఎస్సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బి.టెక్, డిప్లొమా, ఫార్మసి, మరియు పి.జి విభాగముల వరకు చదువుకున్నటు వంటి 18-35 సం.ల వయసు గల నిరుద్యోగ యువతి యువకులు వారి యొక్క బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు మరియు పాస్ పోర్ట్ ఫోటో తో నేరుగా ఇంటర్వ్యూ కు హాజరు కాగలరు.

చిరునామా:

తేదీ :- 14-09-2023

సమయం :- ఉదయం 9:30 నుండి సాయంత్రం 04:00 వరకు ఇంటర్వ్యూలు జరుగును.

స్థలం :- .బి.ఆర్. అంబేద్కర్ స్పందన హాల్, కలెక్ట్రేట్ , ఎన్ఎస్పి కాలనీ, లింగంగుంట్ల, నరసారావుపేట, పల్నాడుజిల్లా

సంప్రదించవలసిన నంబర్లు: ఎం. వీరాంజినేయులు -9160200652 ఔత్సాహిక యువతి యువకులు ముందుగా www.apssdc.in అనే వెబ్ సైట్ నందు రిజిస్టర్ చేసుకోగలరు. మరిన్ని వివరములకు పైన తెలిపిన నంబర్లను సంప్రదించగలరు.

గమనిక: రిజిస్ట్రేషన్ పూర్తి చేసుకోనటువంటి యువతీ యువకులు జాబ్ డ్రైవ్ జరుగు ప్రదేశం నందు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు అని పల్నాడు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి కే. సంజీవరావు తెలిపారు.

## చట్టసభలలోసభల్లో బీసీలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి



కర్నూలు ప్రజాపాలన ప్రతినిధి :సభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ఈనెల 21 22 తారీకుల్లో చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు లిబిసి విద్యార్థి యువజన సంఘం జాతీయ కార్యదర్శి కే రామకృష్ణ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం రాంబాబు బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా కార్యదర్శి భారతి రజక సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు వాడాల నాగరాజులి పిలుపునిచ్చారు సోమవారం బీసీ భవన్ లోఏర్పాటు చేసిన సమావేశంలో లిబీసీ విద్యార్థి యువజన సంఘం జాతీయ కార్యదర్శి కే రామకృష్ణలి మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేయాలని బీసీ జనగణన చేపట్టాలని తదితర డిమాండ్లపై ఈనెల 21 22 తారీకుల్లో చలో ఢిల్లీ కార్యక్రమానికి పిలుపునిచ్చినట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా బీసీ సోదరులు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని కోరారు 18 నుంచి 22 తారీకు వరకు జరుగు పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో చట్టసభల్లో శిలకు 50% రిజర్వేషన్ కల్పించే బిల్లు ప్రవేశపెట్టాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు అదేవిధంగా ఈనెల 21 తారీఖున జంతర్మంతర్ దగ్గర ధర్నా కార్యక్రమం ఉంటుందని అనంతరం 22వ తారీఖున ఆంధ్ర భవన్లో ఓబిసి సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మరియు రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య గారు మరియుజాతీయ స్థాయిలో బీసీ నాయకులు హాజరవుతున్నట్లు వారు తెలిపారు ఈ కార్యక్రమంలో బిసి నాయకులు బలరాముడు మోహన్ లక్ష్మన్న తదితరులు పాల్గొన్నారు

## జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో అన్నా క్యాంటీన్ నిర్వహించిన మింది నరేంద్ర



గోకవరం సెప్టెంబర్ 11 ప్రజా పాలన: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో గోకవరం గ్రామానికి చెందిన టీడీపీ యువ నాయకుడు మింది నరేంద్ర అన్నా క్యాంటీన్ నిర్వహించారు. జగ్గంపేట ఎన్టీఆర్ విగ్రహం వద్ద మింది నరేంద్ర పుట్టినరోజు పురస్కరించుకుని ఆయన ఆర్థిక సహకారంతో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్. పేదలకు వడ్డించిన జ్యోతుల నెహ్రూ. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ఈ రాష్ట్రంలో ఒక నియంత పరిపాలన కొనసాగుతుందని చంద్రబాబు అరెస్టుకు నిరసనగా రెండు రోజులుగా జగ్గంపేటలో జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో అనేక నిరసన కార్యక్రమాలు చేపట్టామని. పార్టీ మేరకు బంద్ పట్టణ ప్రజలు వ్యాపారస్తులు ప్రజలు సంపూర్ణ సహకారంతో పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. చంద్రబాబు అరెస్టుకు నిరసనగా అన్నా క్యాంటీన్ రద్దు చేద్దామని అనుకుంటే ప్రతివారం వస్తున్న పేదలు ఆకలితో ఉండటం వీల్లేదు అని ఆదేశాలు జ్యోతుల నెహ్రూ ఇవ్వడంతో మింది నరేంద్ర పుట్టినరోజు పురస్కరించుకుని క్యాంటీన్ ఏర్పాటు చేశారు..ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అరెస్టు పై నిరసన ర్యాలీ ధర్నా









తిరుపతి జిల్లా, పాకాల, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన న్యూస్) తెలుగుదేశం పార్టీ చంద్రగిరి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని తనయుడు పులివర్తి వినిల్ టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుపై స్థానిక ఆర్టీసీ బస్టాండ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహం నందు రోడ్డుపై కూర్చొని ధర్నా చేశారు. ధర్నా చేస్తున్న ఘటన స్థలానికి చేరుకున్న సిఐ ఓబులేసు, ఎస్ఐ రామకృష్ణ సిబ్బందితో అదుపులోకి తీసుకొని పోలీస్ స్టేషన్ తరలించారు.అనంతరం పులివర్తి వినిల్ మీడియాతో మాట్లాడుతూ నిన్న జరిగిన ఘటన చాలా బాధాకరమని అన్నారు. చంద్రబాబునాయుడు ను అక్రమంగా అరెస్టు చేసి జైలు పంపడం చాలా దారుణమని అన్నారు. కక్ష సాధింపు తోనే చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. త్వరలోనే చంద్రబాబు నాయుడు బయటికి వస్తారని తెలిపారు. అదేవిధంగా చంద్రగిరి నియోజకవర్గంలో అక్రమంగా ఇసుక, ఎర్రచందనం దోపిడీ చేస్తున్నా అలాంటి వాళ్ళని పట్టించుకోవడంలేదని ఇది ప్రజలు గమనిస్తున్నరని తెలియజేశారు. తమ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఇలాంటి అరాచకాలకు పాల్పడలేదని ప్రతి ఒక్క పౌరుడు స్వేచ్ఛగా తిరిగారని, చంద్రగిరి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్ రెడ్డి తల్లిని నా తల్లిలాగా భావించానని అలాంటిది, నా తల్లి శాంతియుతంగా ధర్నా చేస్తుంటే అక్రమంగా అరెస్ట్ చేపించారని, నా తండ్రిపై అక్రమ కేసులు పెట్టారని మాకే ఇలా జరిగితే సామాన్య ప్రజల పరిస్థితి ఏంటని వాపోయారు. అనంతరం చిత్తూర్ రోడ్డు కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాకాల మండల టిడిపి అధ్యక్షులు నాగరాజు నాయుడు, పాకాల మండలం టిడిపి మాజీ అధ్యక్షులు మందలపు వెంకటేష్ బాబు, చిత్తూరు పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు ప్రవీణ్, టిడిపి పార్లమెంటు నాయకులు ఈశ్వర్, చిన్నోడు జార్జి (ప్రసాద్), పాల్గుణ, సిద్ధులు, రమేష్, సురేష్, మోహన్, గోపి, కిరణ్ నాయకులు కార్యకర్తలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆదోనిలో కిడ్డీస్ స్కూల్ లో ఫీజుల పై విచారణ జరపాలి

### డి యస్ యఫ్ ఆధ్వర్యంలో స్పందన లో సబ్ కలెక్టర్ సార్‌కి వినతి పత్రం





ఆదోని ప్రజాపాలన ప్రతినిధి : లిఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి డి యస్ యఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ.....లి ఆదోని డివిజన్ లో కిడ్డీస్ స్కూల్ లో ఫీజులు దందా పై విచారణ చేపట్టాలి ప్రభుత్వ నియమ నిబంధనలను ప్రకారం ఫీజుల పట్టిక బహిరంగంగా స్కూల్ బయట వేయకుండా ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి కిడ్డీస్ స్కూల్ లో ఎల్కేజీ కే 15 వేల నుండి 20వేల రూపాయలు వరకు వసూలు చేస్తూ..... స్కూల్ ఫీజు యూనిఫామ్ ఫీజు బుక్స్ ఫీజు ట్యూషన్ ఫీజు అంటూ ఇలా వేలకు వేలు వసూలు చేస్తుండడం జరుగుతుంది. కానీ స్థానికంగా ఉన్న విద్యాధికారులు ఏమాత్రం పట్టించుకోకుండా కేవలం సీటుకు మాత్రమే పరిమితం కావడం అనేది చాలా దుర్మార్గమైన పరిస్థితి కాబట్టి ఇప్పటికైనా కిడ్డిస్ స్కూలు పై విచారణ జరపాలని లేని వేడల విధంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతాము అనంతరం సమస్యలుతో కుడిన వినతాపత్రం సబ్ కలెక్టర్ సార్ గారికి ఇవ్వడం జరిగింది.. సాబ్ కలెక్టర్ సార్ స్పందిస్తూ తక్షణమే స్కూల్ పై విచారణ జరిపిస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నరసింహులు రాహుల్ వినయ్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## అరెస్టులతో... ప్రజాభిమానాన్ని అడ్డుకోలేరు: కదిరికోట ఆదెన్న, జి.అల్తాఫ్



ఎమ్మిగనూరు ప్రజాపాలన ప్రతినిధి : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైలుకు పంపడంతో... నిరసనగా టిడిపి రాష్ట్ర కమిటీ రాష్ట్ర బంద్ కు పిలుపు నిచ్చింది. దీంతో రాష్ట్ర బంద్ ను విఫలం చేయడానికి పోలీసులు వేకువజాము నుండే టిడిపి నేతల ఇళ్లను ముట్టడించి కట్టడి చేశారు. మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు లికోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డిలి గారి అనుచరులు, టిడిపి నేతలు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్ లను ముందస్తు అరెస్ట్ చేసి అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ కు తరలించారు. సి.ఐ. మధుసూదన రావు, ఎస్సై మస్తాన్ వలిలు పట్టణంలో 144 సెక్షన్ అమలులో ఉందని సహకరించాలని టిడిపి నేతలను కోరారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... అరెస్టులతో టిడిపి ప్రజాభిమానాన్ని అడ్డుకోలేరని తెలిపారు. ప్రజలలో చంద్రబాబుకు వస్తున్న ప్రజా ఆదరణను చూసి తట్టుకోలేక సైకో జగన్ రెడ్డి తప్పుడు కేసులలో ఇరికించి రాచరిక పాలన,అరాచక పాలన కొనసాగిస్తున్నాడని మండిపడ్డారు. టిడిపి నేతలపై ఎన్ని కుట్రలు,కుతంత్రాలు పన్నినా 2024 ఎన్నికల్లో... అంతిమ విజయం తెలుగుదేశం పార్టీ దేనని స్పష్టం చేశారు. పోలీసుల అరెస్టు చేసిన వారిలో పట్టణ టిడిపి ముస్లిం మైనార్టీ నాయకులు గోరా బాషా, మహబూబ్ బాషా, ఆఫ్గాన్ వలీబాషా, టిడిపి ఎస్సీ సెల్ నాయకులు దర్జీ మోషన్న తదితరులు ఉన్నారు.

## పొన్నవోలు సుధాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



విజయవాడ సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి న గరంలోని ఏపీ ఏఏజీ వారి నివాసంలో ఆంధ్రప్రదేశ్ ప్ర భుత్వ అదనపు అడ్వొకేట్ జనరల్ పొన్నవోలు సుధా కర్ రెడ్డిని శాసనమండలి సభ్యులు మొండితోక అరు ణ్ కుమార్ సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు ఆదివారం సిఐడి తరఫున వా దనలు వినిపించిన ఏఏజీ పొన్నవోలు సుధాకర్ రెడ్డిని శాలువతో సత్కరించారు అనంతరం పలు విష యాలపై ఆయనతో కొద్దిసేపు ముచ్చటించారు

## కారంపూడి శ్రీ వీర్ల అంకాలమ్మ తల్లికి పసుపు కుంకుమలు పట్టుచీరలు సమర్పించిన వాసవి సేవాదళ్ మహిళా కమిటీ



కారంపూడి...సెప్టెంబర్11...ప్రజాపాలన... ప్రతినిధి... పట్టణం లో నీ శ్రావణమాసం సందర్భంగా మహిమాన్వితమైన శ్రీ వీర్ల అంకాలమ్మ తల్లి కి వాసవి సేవాదళ్ మహిళా విభాగ్ కమిటీ ఆధ్వర్యంలో మహిళా సభ్యులందరూ కలిసి అమ్మవారికి పసుపు కుంకుమ గాజులు పట్టు వస్త్రాలు తీసుకువచ్చి దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేసి అమ్మవారికి సమర్పించారు దేవాలయ పూజారి వలివేటి వాసు అయ్యవారు గోత్రనామ పూజా కార్యక్రమాలు నిర్వహించి వచ్చిన వారందరికీ తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ కార్యక్రమంలో వాసవి సేవాదళ్ మహిళా అధ్యక్షురాలు గుండా నాగమల్లేశ్వరి ప్రధాన కార్యదర్శి చిన్ని లక్ష్మి ట్రెజరర్ మాడిశెట్టి పుష్పలత కన్వీనర్ భవిరిశెట్టి సీతామహాలక్ష్మి మరియు మహిళా సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బందుకు మద్దతు తెలిపిన జనసేన నేతలు



ఉండి, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) :తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును వైసీపీ ప్రభుత్వం అక్రమ కేసులలో ఇరికించి అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన రాష్ట్ర బందు పిలుపుకు సంఘీభావాన్ని తెలియజేస్తూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఇచ్చిన పిలుపు మేరకు సోమవారం ఉండి నియోజకవర్గంలో నిర్వహించిన బందుకు మద్దతుగా జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నేతలతో కలిసి పాల్గొని తమ సంఘీభావాన్ని తెలిపారు. ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తిగ నాగరాజు ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి బందులో పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అక్రమంగా అరెస్టు చేసిన తెదేపా అధినేత నారా చంద్రబాబు నాయుడును తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు, మహిళా నేతలు పాల్గొన్నారు.

## కొవ్వలి ఆధ్వర్యంలో ఉచిత ఆక్యుపంచర్ శిబిరం



నరసాపురం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ మంగళవారం పట్టణంలోని16వ వార్డులోని అంజుమన్ భవనంలో ఉచిత ఆక్యుపంక్చర్ వైద్య శిబిరం నిర్వహించనున్నామని కొవ్వలి ఫౌండేషన్ దుర్వాహకులు తెలిపారు. ఈ ఆక్యుపంచర్ వైద్య శిబిరం మంగళవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు. తల, మెడ, మడమ, మోకాళ్ళు, మైగ్రైన్, స్త్రీల సమస్యలు, ఇతర దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు ప్రముఖ ఆక్యుపంక్చర్ వైద్యులు, కొవ్వలి ఫౌండేషన్ కార్యదర్శి కొండా శ్రీధర్ ఆక్యుపంక్చర్ వైద్యం ద్వారా ఉచితంగా సేవలందిస్తారని నరసాపురం పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొవ్వలి రామ్మోహన్ నాయుడు కోరారు. మరిన్ని వివరాలకు తమ ఫోన్ నెంబర్ 9849304430 ను సంప్రదించాలని ఆయన సూచించారు.

## చంద్రబాబు అరెస్టుపై రాద్ధాంతం చేయటం సరికాదు: వైసిపి చీరాల ఇంచార్జి కరణం వెంకటేష్




చీరాల, సెప్టెంబర్ 11, ప్రజాపాలన : చంద్రబాబు అరెస్టును రాద్ధాంతం చేయటం సరికాదని, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇంచార్జీ కరణం వెంకటేష్ అన్నారు. చీరాల ఆర్ అండ్ బి అతిథి గృహంలో, ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో, వైసిపి ఇంచార్జ్ వెంక టేష్ మాట్లాడుతూ, చంద్ర బాబు అరెస్టు పై రాద్ధాంతం చేయవద్దని, స్కిల్ కుంభకోణంలో ఆయనపై సిఐడి అభియోగం మోపగా, న్యాయవ్య వస్థ దోషి అని తేల్చిందన్నారు. ప్రజలందరి సాధారణ జనజీవనం కోసం, శాంతిభద్రతలకు విఘాతం కలిగించవద్దని కోరారు. పార్టీ ఆదే శాల మేరకు, సోమవారం విలేకరుల సమావేశంలో వెంకటేష్ మాట్లాడారు. కార్యక్రమంలో మునిసిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు,వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, అర్బన్ ఫైనాన్స్ డైరెక్టర్ గవిని శ్రీనివాసరావు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కొండ్రు బాబ్జీ, మునిసిపల్ కౌన్సిలర్లు, వార్డు ఇన్చార్జిలు, వివిధ హోదాలో ఉన్న నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబుకు సంఘీభావంగా భీమవరం బంద్



భీమవరం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును నిరసిస్తూ సోమవారం భీమవరం నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకులు బంద్ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. రాష్ట్ర బంద్ సందర్భంగా పట్టణంలోని వ్యాపారులు, విద్యాసంస్థలు మూసివేసి స్వచ్ఛందంగా బంద్ పాటించారు. ఈ సందర్భంగా జనసేన, తెదేపా నేతలను పోలీసులు అడ్డుకుని నిర్బంధించారు. తెదేపా రాష్ట్ర కోశాధికారి మెంటే పార్థసారథి, జనసేన పట్టణ అధ్యక్షుడు చెనమలశెట్టి చంద్రశేఖర్ లను గృహనిర్బంధం చేశారు. తెదేపా కార్యాలయంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలకు జనసేన నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి వేండ్ర శ్రీనివాస్ మాట్లాడుతూ చంద్రబాబును రాజమండ్రి జైలుకు తరలించడంతో రాష్ట్రంలో ప్రజలు, అభిమానులు ఆందోళన గురయ్యారని చంద్రబాబుని ప్రజలలో లేకుండా చేద్దామనుకోవడం జగన్, వైసీపీ నేతల వికృత చర్యని విమర్శించారు. జనసేన నాయకుడు ధారపురెడ్డి త్రివిక్రమ్ మాట్లాడుతూ చంద్రబాబుపై అక్రమ కేసులు పెట్టి అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ జిల్లా అధ్యక్షుడు కోటికలపూడి గోవిందరావుల పిలుపు మేరకు రాష్ట్ర బంద్ కు సంఘీభావం తెలిపామని అన్నారు. ఈకార్యక్రమంలో జనసేన పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకర రవి, జనసేన నాయకులు రామాయణం శ్రీనివాస్, అతికేళ అంజనేయ ప్రసాద్, చెన్ను రవి, ఉండవల్లి శ్రీనివాస్ రవి, పాశం హరి, భగత్ సింగ్, మజ్జి నాని, అమరాపల్లి సతీష్, టిడిపి నాయకులు మేరగాని నారాయణమ్మ, రేవు వెంకన్న, మైలాభత్తుల ఐజాక్ బాబు, ఘంటా త్రిమూర్తులు, మెంటే గోపి, ఏద్దు ఏసుపాదం, ఎండి నౌషాద్, గూడూరి సుబ్బారావు, కోళ్ల నాగబాబు, మాదాసు కనకదుర్గ, ఎండి షబీనా, సయ్యద్ నసీమాబేగం, బి.పద్మ, గంధం రాధ, చెల్లబోయిన సుబ్బారావు, కటికల పల్లారావు, చల్లబోయిన గోవింద్, బొక్కా సూరిబాబు, జంపన ధనరాజ్, పంతం వెంకటసతీష్ తదితరులు పాల్గొన్నారు.

## బంద్ ప్రశాంతం.. తెదేపా, జనసేన నేతల అరెస్ట్





నరసాపురం, సెప్టెంబర్ 11 (ప్రజాపాలన ప్రతినిధి) : స్కిల్ డెవలప్మెంట్ స్కాంలో తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ తెలుగుదేశం పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సోమవారం నరసాపురం నియోజకవర్గంలో నిర్వహించిన బంద్ చిన్న చిన్న సంఘటనలు మినహా ప్రశాంతంగా, విజయవంతంగా జరిగింది. బంద్ సందర్భంగా పట్టణంలో వ్యాపార, వాణిజ్య సంస్థలు, బ్యాంకులు, ప్రైవేటు విద్యా సంస్థలను స్వచ్ఛందంగా మూసివేసి బందుకు సహకరించారు. చంద్రబాబు నాయుడు అక్రమ రెస్టును నిరసిస్తూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు నెక్కంటి సుబ్బారావుల ఆధ్వర్యంలో ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు బంద్ కార్యక్రమంలో పాల్గొని పట్టణ వీధులలో తెరిచిన దుకాణాలు, విద్యా, వాణిజ్య సంస్థలను మూసివేయించారు. ఈ సందర్భంగా పోలీసులు పలువురు తెలుగుదేశం, జనసేన పార్టీ నాయకులను గృహ నిర్బంధం చేశారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెదేపా ఇన్చార్జ్ పొత్తూరి రామరాజుతో పాటు డాక్టర్ శిరిగినీడి రాజ్యలక్ష్మి, వాతాడి ఉమామహేశ్వరరావు, పాలూరి బాబ్జి, కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బర్రె మురళి, కాగిత వెంకటేశ్వరరావు, పొన్నాల నాగబాబు తదితరులను, పట్టణంలోని మిషన్ హై స్కూల్ వద్ద జనసేన పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ తో పాటు కోటిపల్లి వెంకటేశ్వరరావు, ఆకన చంద్రశేఖర్, గంటా కృష్ణ, కూనపరెడ్డి రామకృష్ణ, వలవల నాని, పోలిశెట్టి సాంబ తదితరులను, స్థానిక బస్టాండ్ వద్ద సిపిఐ నేత నెక్కంటి సుబ్బారావును పోలీసులు అడ్డుకొని అరెస్టు చేసి స్టేషనుకు తరలించారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేయడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న తమను పోలీసులు అడ్డుకొని అరెస్టు చేయడాన్ని తెదేపా, జనసేన నేతలు ఖండించారు. ఈ సందర్భంగా ప్రభుత్వానికి, పోలీసులకు వ్యతిరేకంగా వారు నినాదాలు చేశారు. అనంతరం పోలీసులు వారిని వ్యక్తిగత పూచికత్తుపై విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం, జనసేన, సిపిఐ, సిపిఎం పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ అన్నపూర్ణ దేవి సమేత నీలకంటేశ్వర స్వామి వారి దేవాలయములో ధ్వజ స్తంభమును పంచనామా



ప్రజాపాలన న్యూస్ శ్రీకాళహస్తి : శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి దేవస్థానమునకు అనుబంద ఆలయమైన ఊరందూరు గ్రామములో శ్రీ అన్నపూర్ణ దేవి సమేత నీలకంటేశ్వర స్వామి వారి దేవాలయము నందు శిధిలావస్థలో వున్న ధ్వజ స్తంభమును తొలగించిలి పంచనామా కార్యక్రమాన్ని తిరుపతి ఆర్టీవో రామారావు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మరియు దేవస్థాన అధికారులు గ్రామ ప్రజలు ఆధ్వర్యంలో నిర్వహించారు.దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం అనుబంధం దేవాలయమైన ఊరందూరు గ్రామములో వెలసిన శ్రీ అన్నపూర్ణ దేవి సమేత నీలకంటేశ్వర స్వామి వారి దేవాలయము ఈ ఆలయం గత 30 సంవత్సరాలుగా జీర్ణద్ధరణ కాకుండా ఉంటే మా పాలకమండలి ఏర్పాటైన తర్వాత ఈ ఆలయాన్ని జీర్ణద్ధరణ జరపాలని రికార్డులు పరిశీలిస్తే కుంబాభిషేకం జరిపి 30 సంవత్సరాల అయిందని తెలిపారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం ప్రతిష్టాత్మకంగా ఈ గ్రామంలో శ్రీ అన్నపూర్ణ దేవి సమేత నీలకంటేశ్వర స్వామి వారి దేవాలయముకీ వెంటనే కుంబాభిషేకం నిర్వహించాలని నిర్ణయించారు.జీర్ణద్ధరణ కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు. బాలాలయము కూడా ఏర్పాటుచేసి జీర్ణద్ధరణ పనులు కూడా జరుగుతున్నాయని తెలిపారు. ఈ దేవాలయమునకు ధ్వజ స్తంభముకి చుట్టూ ఉన్న సిమెంట్ కట్టడం తీసి పెట్టాలని నిర్ణయించాము అదేవిధంగా అక్కడ కట్టడాన్ని పూర్తిగా తొలగించిన తర్వాత ధ్వజ స్తంభము పూర్తిగా దెబ్బతిని తెలిపారు. అందులో భాగంగా ఈరోజు మా దేవస్థానం ఇంజనీరింగ్ శాఖ అధికారులు, రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ, మరియు గ్రామ ప్రజల సమక్షంలో ధ్వజస్తంభముకి పంచనామ కార్యక్రమాన్ని నిర్వహించమని తెలియజేశారు. ఈ ఈనెల 15వ తేదీ శాంతి పూజ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అదేవిధంగా ఈనెల 17 గాని 19 గాని కుంభాభిషేకం నిర్వహించే విధంగా మా ఇంజనీరింగ్ శాఖ అధికారులు కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా ఆర్డిఓ రామారావు శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు,దేవస్థానం అధికారులు డిప్యూటీ ఈవో జే వెంకటసుబ్బయ్య,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నూకరత్నం,ఏఈఓ లోకేష్ రెడ్డి,అనుబంధ ఆలయాల సూపరిండెంట్ శ్రీహరి, సి ఎస్ ఓ రాజశేఖర్ రెడ్డి, తాసిల్దార్ ద్వారకానాథ్ రెడ్డి, వీఆర్వో సునీత, పోలీస్ శాఖ సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ సాంబశివయ్య, దేవస్థాన సిబ్బంది స్థపతి కుమార్, అనుబంధ ఆలయాల ఇంచార్జ్ యోగేష్, ఆలయ అర్చకులు జనార్ధన్ శర్మ, మరియు గ్రామ ప్రజలు చంద్రారెడ్డి, విజయ్ భాస్కర్ రెడ్డి, రామిరెడ్డి, నీలకంఠారెడ్డి, సుబ్బరాయ మొదలయ్య, రఘురామయ్య, రామచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 41 రోజులుగా రాజన్న ఉచిత భోజనం కార్యక్రమం



జగ్గయ్యపేట సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధిది వంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశ యాల స్ఫూర్తితో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గ య్యపేట నియోజకవర్గ ఎమ్మెల్యే,టీటీడీ పాలక మం డలి సభ్యులు సామినేని ఉదయభాను నియోజకవ ర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు నిరం తరం జరిగే విధంగా రాజన్న ఉచిత భోజనం కార్య క్రమాన్ని ఏర్పాటు చేశారు.సోమవారం నాడు 41వ రోజు కొనసాగింది.నియోజకవర్గం నుండి పలు పను ల నిమిత్తం పట్టణానికి వచ్చిన వ్యాపారస్తులు,వివిధ వృత్తుల వారు, ఉద్యోగస్తులు,విద్యార్థులు పట్టణానికి చెందిన నిరుపేదలు,అనాథ వృద్ధులు,నిరాశ్రయులు 780 మంది ఈరోజు రాజన్న ఉచిత భోజనం చేశారు

## పి.ఏ.సీ.యస్. కార్యాలయ భవనం - గోడౌన్ భవనాలను ప్రారంభించిన కేడీసీసీబీ చైర్మన్ తాతినేని పద్మావతి ఎమ్మెల్యే మొండితోక జగన్ మోహన్ రావు



వీరులపాడు సెప్టెంబర్ 11 ప్రజా పాలన ప్రతినిధి మం డలంలోని జుజ్జూరు గ్రామంలో కేడీసీసీబీ నిధులు రూ .40 లక్షల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించి న ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘ భ వనం మరియు గోడౌన్ భవనాలను కృష్ణాజిల్లా సహ కార కేంద్ర బ్యాంకు చైర్మన్ తాతినేని పద్మావతి తో కలి సి శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు సోమవారం ప్రారంభించారు ఈ సందర్భంగా ఎ మ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి వ్యవసాయానికి అధిక ప్రాధాన్యత ఇ స్తున్నారని, రైతుల సంక్షేమం –అభివృద్ధి కోసం పలు పథకాలను ప్రవేశపెట్టి సమర్థవంతంగా అమలు చేస్తు న్నారని తెలిపారు.అదే విధంగా రైతులకు సకాలంలో విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు కోఆపరే టివ్ సొసైటీల ద్వారా అందించటానికి చర్యలు తీ సుకుంటున్నామని, రైతులు పండించిన పంటలకు గి ట్టుబాటు ధరలు అందేలా కృషి చేస్తున్నామన్నారు. రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామాల్లో రైతు భ రోసా కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సొసైటీ భవనాలను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్నా మని, తద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులు , పంట కొనుగోలు కేంద్రాలు ఆయా గ్రామాల్లోనే అందుబాటులో ఉంటా యన్నారు. రైతులకు పెద్ద ఎత్తున రుణాలను కూడా కేడిసిసి బ్యాంక్ పలు స్కీములు ద్వారా తక్కువ వడ్డీ కే అందజేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థాని క ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయ కులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు పరాకాష్ట



పల్నాడు జిల్లా .నరసరావుపేట . సెప్టెంబర్ 11.( ప్రజా పాలన ప్రతినిధి. ): మాజీ ముఖ్యమంత్రి, తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు పై నిరాదరణ ఆరోపణలతో అరెస్టు చేయించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి నిరంకుశ పాలనకు పరాకాష్టని లిజై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ) పల్నాడు జిల్లా అధ్యక్షుడు, న్యాయవాది జొన్నలగడ్డ విజయ్ కుమార్లి పేర్కొన్నారు . తెలుగుదేశం పార్టీ సోమవారం ఇచ్చిన రాష్ట్ర బంద్ కు లిజై భీమ్ భారత్ పార్టీ(జేబీపీ)లి సంపూర్ణ మద్దతిస్తూ మాట్లాడారు. ప్రతి పక్షాలను రాజకీయంగా ఎదుర్కోవాలే తప్ప వ్యవస్థలను అడ్డం పెట్టుకొని కక్ష సాధింపు చర్యలకు పాల్పడ కూడదని ఆయన సూచించారు. 14 ఏళ్ళ ముఖ్యమంత్రి 40 సంవత్సరాల రాజకీయం 73 సంవత్సరాల వయసున్న వ్యక్తిని ఆ విధంగా భయానక పరిస్థితుల్లో అరెస్ట్ చేయడం, జైలుకు పంపటం కెరెక్ట్ కాదన్నారు. రాజ్యాంగ విలువలకు, ప్రజాస్వామ్య స్ఫూర్తికి పాతరేస్తూ ప్రజాస్వామ్యాన్ని కొంచెం కొంచెంగా చంపుతూ నేడు ప్రజాస్వామ్యాన్ని పూర్తి గా చంపారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యాన్ని బతికించుకునేందుకు ప్రతి ఒక్కరు ఐక్యమవ్వాలని ఆయన పిలుపునిచ్చారు. లితెదేపా నాయకులు న్యాయవాది పూజల వెంకట కోటయ్యలి మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అరెస్టును ప్రజాస్వామికవాదులు, మేధావులు వివిధ పార్టీ నాయకులు ముక్తకంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రాజ్యాంగపరమైన పరిపాలన కాకుండా రాజారెడ్డి రాజ్యాంగం నడుస్తున్నదన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని ఆయన చెప్పారు. లిహౌస్ అరెస్ట్ అయినప్పటికీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా నేల మీద తడుస్తూనే నిరసన వ్యక్తం చేశారు.లి కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## బ్రేక్ ఈవెన్ సాధించిన "మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి"




టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో నటించిన రొమాంటిక్ కామెడీ ఎంటర్టైనర్ మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం కాన్సెప్ట్ తో పాటుగా, సినిమాలోని ఫన్ మరియు ఎమోషన్స్ ఆడియెన్స్ ను ఆకట్టుకుంటున్నాయి. మహేష్ బాబు పి దర్శకత్వం వహించిన ఈ సినిమా బ్రేక్ ఈవెన్ సాధించడం జరిగింది. ఈ చిత్రం నేటి నుండి ప్రాఫిట్స్ లోకి అడుగు పెట్టనుంది. ఈ చిత్రం సాధించిన విజయం పట్ల చిత్ర యూనిట్ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రదన్ ఈ చిత్రానికి సంగీతం అందించారు. ఈ చిత్రం లాంగ్ రన్ లో మంచి వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది.

## మాటిస్తున్నా.. మహేశ్ బాబుతో సినిమా చేస్తా




ఎస్.జె. సూర్య.. చాలా మంది సినీ ప్రియులకు బాగా తెలిసిన పేరు. ముఖ్యంగా మహేశ్ బాబు స్పైడర్? సైకో విలన్ అంటే టక్కున గుర్తుపట్టేస్తారు. దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న ఆయన.. నటుడిగానూ ప్రేక్షకుల్లో ఓ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. క్యారెక్టర్ ఆర్టిస్ట్?గా, విలన్?గా పలు సినిమాల్లో నటించి మెప్పించారు. అయితే తాజాగా ఆయన సూపర్ స్టార్ మహేశ్ బాబు గురించి మరోసారి మాట్లాడారు. ఎప్పటికైనా మహేశ్?తో ఓ సినిమా తీసి సూపర్ హిట్ కొడతానని అభిమానులకు మాటిచ్చారు. ఏ సినిమా అంటే వివరాల్లోకి వెళితే.. ఎస్?జేసూర్య.. గతంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్?తో 'ఖుషి' సినిమా చేసి బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్న సంగతి తెలిసిందే. పవన్ కెరీర్‌లో అది బిగ్గెస్ట క్లాసిక్ హిట్‌గా నిలిచిపోయింది. అలాగే ఆయన.. మహేశ్? బాబూతో 'నాని' అనే సినిమా చేశారు. ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. ఆ తర్వాత మహేశ్? నటించిన స్పైడర్ సినిమాలో సైకో విలన్‌గా నటించి భయపెట్టారు. కానీ ఈ రెండు చిత్రాలు అట్టర్ ఫ్లాప్ అయ్యాయి. అయితే ఎస్? జేసూర్య.. ప్రస్తుతం పలు చిత్రాలతో బిజీగా ఉన్నారు. అందులో జిగర్తాండ డబుల్ ఎక్స్ ఒకటి. తాజాగా ఈ చిత్ర టీజర్ రిలీజైంది. ఈ టీజర్?ను తెలుగులో మహేశ్‌బాబు రిలీజ్ చేశారు. దీనికి సంబంధించిన ఈవెంట్?లో పాల్గొన్న ఎస్‌జే సూర్య మాట్లాడుతూ.. "నాని అనే సినిమా చేశాను అది పెద్దగా ఆడలేదు. కానీ మహేశ్ బాబు మంచి పెర్‌ఫార్మెన్స్ చేశారు. మహేశ్?తో కలిసి ఓ సినిమాలో నటించారు. అయితే మహేశ్‌తో ఎప్పటికైనా ఓ హిట్ సినిమా తీసి బ్యాలెన్స్ చేయాలి. తమిళంలో అజిత్, విజయ్, తెలుగులో పవన్‌కు ఓ సూపర్ హిట్ ఇచ్చాను. కానీ మహేశ్‌తో సూపర్ హిట్ ఇవ్వలేదు. ఎప్పటికైనా ఇస్తాను. మాట ఇస్తున్నాను" అని పేర్కొన్నారు. గతంలోనూ ఓ సారి ఎస్‌జే సూర్య.. నాని సినిమా పరాజయంపై మాట్లాడారు. ఆ సినిమా సమయంలో మహేశ్ అన్న ఓ మాట తననెంతో బాధపెట్టిందని కూడా అప్పుడు గుర్తుచేసుకున్నారు. "నాని సినిమా విషయంలో నాకింకా ఇప్పటికీ బాధగానే ఉంది. నాని అనుకున్నంత విజయాన్ని అందుకోలేకపోయింది. సినిమా రిలీజయ్యాక ఓసారి మహేశ్.. 'మీరు ఈ చిత్రాన్ని ఎంతో ఇష్టపడి చేశారో నాకు తెలుసు. రిజల్ట్? పక్కనపెడితే మిమ్మల్ని, మీ వర్క్‌ను నేను అభిమానిస్తున్నా' అని అన్నారు. ఆయన మాట బాధను కలిగించింది. పవన్ కల్యాణ్‌కు హిట్ ఇచ్చాను. మహేశ్‌కు ఇవ్వలేకపోయాననే బాధ అలానే ఉండిపోయింది. మళ్లీ దర్శకుడిగా తప్పకుండా మహేశ్‌తో సినిమా చేసి.. తప్పకుండా హిట్ కొడతాను అని అన్నారు.


## అలాగే చేస్తానంటే కుదరదు: శోభిత ధూళిపాళ



తెలుగు కథానాయిక శోభిత ధూళిపాళ తాజాగా తన సినిమాల పై మాట్లాడారు. ఇంతకీ, శోభిత ధూళిపాళ ఏం కామెంట్స్ చేసిందంటే.. 'ఒక నటి అన్నాక ఫలానా పాత్రలే చేస్తానంటే ఇండస్ట్రీలో కుదరదు. నా విషయానికి వస్తే.. నాకొచ్చిన అవకాశాల్లోంచే మంచి పాత్రల్ని ఎంచుకుంటున్నాను. ఆ పాత్రల కోసం నేను వందశాతం మనసు పెట్టి పని చేస్తున్నాను' అందుకే, నాకు నటిగా మంచి గుర్తింపు వస్తోంది అంటోంది శోభిత ధూళిపాళ. శోభిత ధూళిపాళ 'మేడ్ ఇన్ హెవెన్ 2'లో తార పాత్రతో అలరించింది. కమర్షియల్‌గా విజయవంతమైన దర్శకురాలు జోయా అక్తర్ 'మేడ్ ఇన్ హెవెన్ 2'లో ప్రధాన పాత్ర నాకివ్వడం ఇప్పటికీ తాను నమ్మలేకపోతున్నా అంటూ శోభిత ధూళిపాళ చెప్పుకొచ్చింది. అలాగే, ఆమె ఇంకా మాట్లాడుతూ.. 'మూడేళ్లుగా నేను తెలుగు, హిందీ, మలయాళ, తమిళ భాషల్లో భిన్నమైన పాత్రలు పోషించాను. నా పనితీరు దర్శకనిర్మాతలతో పాటు ప్రేక్షకులకు నచ్చిందనే భావిస్తున్నాను. నేను సరైన మార్గంలోనే ప్రయాణిస్తున్నాను. నా సినీ జర్నీ ఇప్పుడు చాలా బాగుంది' అంటూ శోభిత ధూళిపాళ కామెంట్స్ చేసింది.

## షారుఖ్ వచ్చేశాడు ఇక వాళ్లిద్దరు కూడా వస్తే..!






బాలీవుడ్ బాద్షా షారుఖ్ ఖాన్ పఠాన్ జవాన్ రెండు సినిమాలతో తిరిగి సూపర్ ఫాం లోకి వచ్చాడు. దశాబ్ధాలుగా షారుఖ్ సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న ఆయన ఫ్యాన్స్ ఈ ఏడాది రెండు బ్లాక్ బస్టర్ హిట్లతో సూపర్ జోష్ లో ఉన్నారు. పఠాన్ సినిమా బాలీవుడ్ డైరెక్టర్ తో చేసిన షారుఖ్ జవాన్ ని తమిళ దర్శకుడు అట్లీతో చేశాడు. ఈ రెండు సినిమాలు షారుఖ్ బాక్సాఫీస్ స్టామినా ఏంటన్నది ప్రూవ్ చేశాయి. ఇదే ఏడాది మరో సినిమాతో వస్తున్నాడు షారుఖ్. షారుఖ్ సినిమా బాక్సాఫీస్ దగ్గర సందడి చేసి చాలా రోజులవుతుంది. షారుఖ్ హిట్ కొడితే ఆ సినిమా చేసే వసూళ్ల హడావిడి ఎలా ఉంటుందో తెలుస్తుంది. అయితే కొన్నాళ్లుగా సరైన ఫాం లో లేని షారుఖ్ హిట్ ట్రాక్ ఎక్కేశాడు. షారుఖ్ తర్వాత ఆమీర్ ఖాన్, అక్షయ్ కుమార్ లు కూడా ఫాం లోకి రావాల్సి ఉంది. బాలీవుడ్ లో అక్కి భాయ్ సక్సెస్ రేటు తెలిసిందే. కానీ ఈమధ్య ఆయన సినిమాలు కూడా అక్కడ బోల్తా కొడుతున్నాయి. అక్షయ్ కుమార్ సినిమాలు ఇంత దారుణంగా పోవడం ఆ హీరో ఫ్యాన్స్ ని టెన్షన్ లో పడేస్తుంది. అక్షయ్ ఓ సాలిడ్ హిట్ తో కం బ్యాక్ ఇవ్వాలని ఫ్యాన్స్ కోరుతున్నారు. ఇక మరోపక్క ఆమీర్ ఖాన్ కూడా వరుస ఫ్లాపులు అందిస్తూ కెరీర్ లో వెనకపడ్డాడు. మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ ఆమీర్ ఖాన్ తన మార్క్ ప్రయోగాలతో బాలీవుడ్ లో ఎన్నో సూపర్ హిట్ సినిమాలు చేశారు. కానీ ఎందుకో ఈమధ్య ఆయన ఏ సినిమా చేసినా ప్రేక్షకులను ఇంప్రెస్ చేయట్లేదు. అందుకే ఆమీర్ ఖాన్ సినిమాలకు కొద్దిపాటి బ్రేక్ ఇచ్చారు. మరోపక్క సల్మాన్ ఖాన్ కూడా హిట్లు ఫ్లాపుల మధ్య ఉన్నాడు. షారుఖ్ హిట్ ఫాం తో మిగతా హీరోల ఫ్యాన్స్ కూడా తమ హీరోలు కూడా తిరిగి సక్సెస్ ట్రాక్ ఎక్కాలని కోరుతున్నారు. షారుఖ్ తర్వాత నేషనల్ లెవెల్ లో స్టామినా చూపించే హీరో ఎవరన్నది చూడాలి. అక్షయ్ కుమార్ ప్రస్తుతం ఏడు సినిమాలు సెట్స్ మీద ఉన్నాయి అందులో నాలుగు షూటింగ్ జరుపుకుంటుండగా ఒకటి పోస్ట్ ప్రొడక్షన్ వర్క్ జరుపుకుంటుంది. మిగతా రెండు సినిమాలు ప్రీ ప్రొడక్షన్ లో ఉన్నాయి. లాల్ సింగ్ చద్దా సినిమా తర్వాత ఆమీర్ ఖాన్ సలాం వెంకీ సినిమాలో క్యామియో రోల్ చేశాడు. నెక్ట్స్ సినిమాకు గ్యాప్ తీసుకునే ఆలోచనలో ఉన్నారు ఆమీర్.

## బాహుబలి 2 ను క్రాస్ చేసిన "గదర్ 2"




సన్నీ డియోల్, అమీషా పటేల్, ఉత్కర్ష్ శర్మ, గౌరవ్ చోప్రా, మనీష్ వద్వా, సిమ్రత్ కౌర్ లు ప్రధాన పాత్రల్లో నటించిన పీరియడ్ యాక్షన్ డ్రామా గదర్ 2. ఈ చిత్రం థియేటర్ల లో రిలీజ్ అయ్యి ప్రేక్షకులను, అభిమానులని విశేషం గా ఆకట్టుకుంటుంది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ క్రియేట్ చేస్తోంది. ఈ చిత్రం హిందీ బాక్సాఫీస్ వద్ద అద్భుతాలు క్రియేట్ చేస్తోంది. నిన్నటి వరకూ ఈ చిత్రం 515 కోట్ల రూపాయలకి పైగా నెట్ వసూళ్లను రాబట్టింది ఈ సినిమా. దీంతో బాహుబలి 2 చిత్రం సాధించిన లైఫ్ టైమ్ వసూళ్లను క్రాస్ చేసినట్లు అయ్యింది. ఈ చిత్రం నెక్స్ట్ టార్గెట్ పఠాన్. మరి ఆ రికార్డ్ ను బ్రేక్ చేస్తుందో లేదో చూడాలి. ఈ చిత్రం లాంగ్ రన్ లో మరింత వసూళ్లను రాబట్టే అవకాశం ఉంది.

## రూల్స్ రంజన్ అతన్ని కాపాడుతుందా..?



యువ హీరోల్లో సక్సెస్ మీటర్ లో చాలా వెనుక పడ్డాడు కిరణ్ అబ్బవరం. మొదటి రెండు సినిమాలు ప్రేక్షకులను అలరించగా ఆ తర్వాత అతనికి అసలు పరీక్ష మొదలైంది. వరుస సినిమాలు చేస్తున్నా యంగ్ హీరోకి లక్ కలిసి రావట్లేదు. ఈ క్రమంలో ఈ ఇయర్ మొదట్లో వినరో భాగ్యము విష్ణు కథ సినిమా హిట్ అయ్యింది. 3 ఫ్లాపుల తర్వాత ఒక హిట్ హమ్మయ్య అనుకునేసరికి మళ్లీ మరో ఫ్లాప్ పలకరించింది. కథల ఎంపికలో లోపమా లేక అన్ లక్కీనా అన్నది తెలియదు కానీ కిరణ్ అబ్బవరం కెరీర్ రిస్క్ లోనే ఉంది. ఓర చూపులతో తెలుగమ్మాయి అయినా సరే పట్టువదలని విక్రమార్కుడిలా కష్టపడుతూనే ఉన్నాడు కిరణ్. లేటెస్ట్ గా రూల్స్ రంజన్ అంటూ మరో సినిమాతో వస్తున్నాడు. ఈ సినిమా ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు వస్తుంది. కృష్ణ డైరెక్ట్ చేసిన ఈ సినిమా ట్రైలర్ ఆసక్తికరంగా ఉంది. లైఫ్ లో అన్నీ రూల్స్ పాటిస్తూ రూల్స్ పాటించాలని చెబుతూ ఉండే హీరో లైఫ్ లో అసలు రూల్స్ లేని విధంగా మారి రిస్క్ లో పడతాడు. అసలు ఈ రూల్స్ రంజన్ కథ ఏంటి ఈ సినిమా ప్రేక్షకులను ఏమేరకు ఎంటర్టైన్ చేస్తుంది అన్నది చూడాలి. హిట్ వస్తే ఎంత ఖుషిగా ఉంటుందో ఫ్లాప్ వస్తే అంతే నిరుత్సాహంగా ఉంటుంది. వినరో భాగ్యము సినిమా ముందు 3 ఫ్లాపులతో దాదాపు కెరీర్ ముగిసింది అనుకునే లోగా మళ్లీ హిట్ తో తన సత్తా చాటాడు కిరణ్ అబ్బవరం. రూల్స్ రంజన్ తో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తున్న కిరణ్ అనుకున్న విధంగా సక్సెస్ అందుకుంటాడా లేదా అన్నది చూడాలి. తను ఎంచుకున్న ప్రతి కథలో తన వరకు బాగానే చేస్తున్నా ఆడియన్స్ కు కనెక్ట్ అవడంలో వెనక పడుతున్నాడు కిరణ్ అబ్బవరం. అయితే రూల్స్ రంజన్ సినిమా ట్రైలర్ మాత్రం ఎంగేజింగ్ గా ఉంది. తప్పకుండా ఈ సినిమా ఆడియన్స్ ని ఎంటర్టైన్ చేసే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు. ఈ సినిమాలో కిరణ్ అబ్బవరం సరసన నేహా శెట్టి హీరోయిన్ గా నటించింది. రీసెంట్ గా ఆమె బెదురులంక సినిమాతో హిట్ అందుకుంది. మరి ఈ సినిమాకు ఆమె లక్ కలిసి వస్తుందేమో చూడాలి. పోటీగా రాం స్కంద వస్తుంది. మాస్ యాక్షన్ మూవీకి ఈ రూల్స్ రంజన్ ఎంటర్టైన్మెంట్ ఆడియన్స్ కు ఎక్కుతుందా లేదా అన్నది రిలీజ్ నాడు తెలుస్తుంది.


బహుజన్ బజార్
bahujan bazaar
www.bahujanbazaar.in



మిత్రులందరికీ జై భీం,

మన పోరాట యోధురాలు ఝల్‌కరీ భాయా చరిత్రను వక్రీకరించి ఝాన్సీలక్ష్మీ భాయి చరిత్రను మన చేత ప్రచారం చేయించిన విషయం మీకు తెలుసు దీనికి కారణం మన రచయితలను మనం ప్రోత్సహించకపోవడం. అదేవిధంగా మన రచనలు ప్రతి ఊరులో అందుబాటులో లేకపోవడం వల్ల మన బహుజన వాదం వెనుకబడుతున్న విషయం కూడా మన అందరికి తెలుసు

అందువల్ల బహుజన రచనలను అన్నింటిని మీరు అర్డరు చేసిన వెంటనే మీకు అందించే విధంగా చేద్దాం. బహుజన రచయితలను ఆర్థికంగా బలోపేతం చేయడం వల్ల మన చరిత్రలను వెలికితీసే విధంగా చేద్దాం. పుస్తకాలను కొనండి, చదవండి, హాస్టల్ పిల్లలకు బహుమానం ఇవ్వండి.

లాభాలు

- అన్ని ప్రాంతాలు తిరుగకుండా ఇంటినుండే కోరుకున్న పుస్తకాన్ని ఇంటివద్దకు తెప్పించుకోవడం సులువవుతుంది. తద్వారా సమయం డబ్బు ఆదా అవుతుంది.
- మనవాళ్ళ బహుజన చరిత్ర తెలుసుకోవడం బహుజనాభివృద్ధికి, సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక రంగాలల్లో తగిన విధంగా అవగాహనకు అవకాశం ఉంటుంది.
- బహుజనులకు సంబంధించిన రచయితలు ఎవరెవరు ఎక్కడ ఉన్నారు ఏమేమి రచయినలు చేసారో సులభంగా ఒకేచోట తెలుస్తుంది.
- బహుజన రచయితలు ఆర్థికంగా బలపడటం వల్ల పరిశోధనాత్మకత అభివృద్ధి (Research and Development) సాధ్యం అవుతుంది.

ఉచితం: రూ. 1000/- తో సభ్యత్వం తీసుకున్నవారికి సంవత్సర కాలములో పుస్తకాల రవాణా ఖర్చులు ఉచితం.
రూ. 500/-లకు పైన కొనగోలు చేసే పుస్తకాలపై కూడా రవాణా ఖర్చులు ఉచితం.

ప్రతి యొక్క బహుజనుడు కనీసం ఒక పుస్తకాన్ని కొని హాస్టల్ పిల్లలకు ఉచితంగా ఇచ్చి బహుజనాభివృద్ధి తోడ్పడండి.

జై భీం, జై పూలే, జై బహుజన

డాక్టర్ కె. శివ భాగ్యారావు బహుజన IRS-VRS


Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16. and SREE SESHASAI ENTERPRISES "D.NO : 3-88, "C/O CHANDRA THEATER," GOSALA VILLAGE, "MAIN ROAD, PENAMALURU MANDAL, KRISHNA DT, ANDHRAPRADESH, India. Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com
PIN: 521151."MOBILE :9912333140 Email : sreeseshasaivja@gmail.com.